

మంగళవారం 17 నవంబర్ 2026 పేజీలు : 8

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదుశిబిరాలను పకడ్బందీగా నిర్వహించాలి



డబుల్ బెడ్ రూంలో కేటాయింపుల్లో అసలైన అర్హులు ఎవరు?

ఖానాపూర్ నవంబర్ 16(ప్రజా జ్యోతి) గత ప్రభుత్వ హాయంలో నాలుగేళ్ల క్రితం అనేక అక్రమాలతో అప్పటి నాయకుల అధికారుల చేతివాటంతో అసలైన లబ్ధిదారులను పక్కన తొలి అనర్హులకి ఇల్లు కేటాయించాలన్న పోరాటం కొనసాగుతూనే ఉంది. ఈ మేరకు అప్పటి ఇప్పటి నలుగురు కలెక్టర్లతో పాటు సర్వేలు నిర్వహించిన ఇప్పటికీ అనర్హులను గుర్తించకపోవడం విచారకరం ఈ డబుల్ బెడ్ రూమ్ లో కార్లు బంగ్లాలు, ఉద్యోగాలు ఉన్నవారితో పాటు ఖానాపూర్ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లో ప్రక్క బోత్,ముధోల్ నియోజకవర్గాలకు చెందిన లబ్ధిదారులకు ఇల్లు కేటాయించారు అన్న ఆరోపణలు ఉన్నాయి

2



సర్వేల పేర సమయం వృధా

సెల్ఫ్ అఫిడవిట్ తప్పనిసరి

తప్పని తెలితే చట్టపర శిక్ష

ఖానాపూర్ లో, బోథ్, ముధోల్ నియోజకవర్గం లబ్ధిదారుల అక్రమ ఎంపిక

కలెక్టర్ కఠిన చర్యలకు ఆదేశాలు.

ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాల పెంపునకు ప్రతి షాత్మక విద్యాసంస్థల సందర్శన



మైసూర్ ఆర్ఐఐ, బెంగళూ రు ఐఐఎంను

సందర్శించనున్న పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు

జెండా ఊపి పర్యటనను ప్రా రంభించిన జిల్లా కలెక్టర్ రా జర్షి షా

11

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



పథకాల అమలుకు అర్హతే ప్రామాణికం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

3

“ఎ ల్ ని నో “ ను ప్రకృతి మిత్రులుగా మారి ఎదుర్కొదాం

ప్రకృతిమిత్ర తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకుడు, ప్రభుత్వ పర్యావరణ వేత్త గుండేటి యోగేశ్వర్

మంచిర్యాల ,16,నవంబర్ (ప్రజాజ్యోతి): “ఎ ల్ ని నో “ ను ప్రకృతి మిత్రులుగా మారి ఎదుర్కొదాం అని ప్రకృతిమిత్ర తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకుడు, ప్రభుత్వ పర్యావరణ వేత్త గుండేటి యోగేశ్వర్ పిలుపు నిచ్చారు .ప్రతి నీటి బొట్టును రేపటి కోసం దాచుకోవాలని, ఆర్.ఓ ప్లాంటు నీటిని అవసరాలకు వాడుకోవాలని విద్యార్థులు ప్రకృతి మిత్ర అలవాట్లు పెంచుకోవాలని పాఠశాల ఆవరణలో మొక్క నాటి స్ఫూర్తి నిచ్చిన ప్రకృతిమిత్ర అన్నారు. నేడు భారతదేశంలో పాటు అంతర్జాతీయ స్థాయిలో ఎదుర్కొంటున్న ఎ ల్ ని నో వాతావరణ మార్పుల ప్రభావం, జల వనరుల రక్షణ,ప్రకృతి మిత్ర అలవాట్లు గురించి అవగాహన కలిగించేందుకు ప్రకృతి మిత్ర తెలంగాణ, హైదరాబాద్ .. రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉప్పల్ మండలం, నాగోల్ లోని పి ఎం .శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రస్తుత ప్రపంచం ఎదుర్కొంటున్న “ఎ ల్ నీ నో వాతావరణ మార్పులు.. కారణాలు..మానవ బాధ్యత” పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకృతిమిత్ర రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర ప్రభుత్వ “ వాల్టా” అథారిటీ ప్రభుత్వ పర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్ , నాగోల్ మున్సిపల్ కమిషనర్ సంపత్ పాల్గొని అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మానవుడు చేసే తప్పిదాల వలన వ్యాప్తంగా భూతాపం పెరిగి అమెరికా దక్షిణాసియా భూమధ్యరేఖ వద్ద ఉన్న పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రతలు అతిగా పెరగటం తో “సూపర్ ఎల్ నినో” గా మారిందని దానికి కారణం కేవలం మానవుని యొక్క దుష్ట చర్యలు






కావడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులు రాకుండా ఉండాలంటే ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం,వివిధ పర్యావరణ చట్టాలు, నీరు ..చెట్టు.. నేల “వాల్టా” చట్టం ప్రకారం ప్రకృతి మిత్రులుగా మారాలని పిలుపునిచ్చారు. విద్యార్థులతో పాటు అన్ని రకాల ప్రజలు ప్రస్తుత వర్షాల పరిస్థితి ,నీటి లభ్యత పరిస్థితులను అర్థం చేసుకొని నీటిని చాలా పొదుపుగా వృధా చేయకుండా వినియోగించుకోవాలని, ప్రతి ఇంటింటా వర్షం నీటిని ఒడిసి పట్టే ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ప్రకృతి మిత్రులుగా మారాలని పేర్కొన్నారు. ఇంటి లోనీ ఆర్.ఓ ప్లాంట్ నీటిని ఇతర అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ సందర్భాల్లో నీటిని వృధా కాకుండా పొదుపుగా వాడి దాచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎలినినోపై అవగాహన కలిగించే ప్రత్యేక పోస్టర్లను ఆవిష్కరించారు.. ప్రకృతి రక్షణలో ప్రతిభ కనబరిచిన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం హైదరాబాదు , రంగారెడ్డి జిల్లా ప్రకృతిమిత సభ్యులతో కలిసి ప్రతిజ్ఞ చేసారు. .. పాఠశాల ఆవరణలో పచ్చని మొక్కలు నాటారు. ఖాదీ గ్రామీణ పరిశ్రమల పూర్వ అధికారి మెరుగు భూమయ్య, ఇన్చార్జి హెచ్.ఏం. ఎం.సుధాకర్,జిల్లా విశ్రాంత పరిశ్రమల అధికారి పద్మభూషణ్ రాజు, సివిల్ ఇంజనీర్ మాటేటి లక్ష్మీ నారాయణ, ప్రకృతి మిత్ర మహిళ కార్యదర్శి ఏం. విజయలక్ష్మి రాజు మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో “ఎల్ నినో “ ,ప్రకృతి ని రక్షించేందుకు అవగాహన కల్పిస్తామన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతగా వనరులను పొదుపుగా వాడుకోవాలన్నారు. వివిధ శుభ అశుభ, సందర్భాల్లో మొక్కలు నాటి వృక్షాలుగా ఎదిగేలా రక్షించాలని కోరారు. పాఠశాల గ్రీన్ క్లబ్ విద్యార్థి ఆదర్శ్ ప్రకృతి పాటలతో, సాయి నిధి చక్కని సందేశంతో అలరింపచేశారు.. బహుమతులు అందుకున్నారు. . ఈ సందర్భంగా నిర్వాహకులో ప్రకృతిమిత్ర ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్. ఏం ఉపాధ్యాయులు ప్రకృతిమిత్ర సభ్యులను అభినందించారు. సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగోల్ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు. శంకర్,రాజవర్ధన్,జయప్రద,పద్మ,కవిత సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూంలో కేటాయింపుల్లో అసలైన అర్హులు ఎవరు?

నాలుగేళ్లయిన తేలని వ్యవహారం

సర్వేల పేర సమయం వృధా
సెల్ఫ్ అఫిడవిట్ తప్పనిసరి
తప్పని తెలితే చట్టపర శిక్ష
ఖానాపూర్ లో, బోథ్, ముధోల్ నియోజకవర్గం లబ్ధిదారుల అక్రమ ఎంపిక
కలెక్టర్ కఠిన చర్యలకు ఆదేశాలు.

ఖానాపూర్ నవంబర్ 16(ప్రజా జ్యోతి) గత ప్రభుత్వ హాయంలో నాలుగేళ్ల క్రితం అనేక అక్రమాలతో అప్పటి నాయకుల అధికారుల చేతివాటంతో అసలైన లబ్ధిదారులను పక్కన తొలి అనర్హులకి ఇల్లు కేటాయించాలన్న పోరాటం కొనసాగుతూనే ఉంది. ఈ మేరకు అప్పటి ఇప్పటి నలుగురు కలెక్టర్లతో పాటు సర్వేలు నిర్వహించిన ఇప్పటికీ అనర్హులను గుర్తించకపోవడం విచారకరం ఈ డబుల్ బెడ్ రూమ్ లో కార్లు బంగ్లాలు, ఉద్యోగాలు ఉన్నవారితో పాటు ఖానాపూర్ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లో ప్రక్క బోత్,ముధోల్ నియోజకవర్గాలకు చెందిన లబ్ధిదారులకు ఇల్లు కేటాయించారు అన్న ఆరోపణలు ఉన్నాయి రేక్కాడితే కానీ బొక్కడని నిరుపేదలు ఒంటరి మహిళలు ఎంతోమంది అర్హులు దరఖాస్తులు చేసుకున్న లక్కీ లాటరీ పేరా తుతూ మంత్రంగా నిర్వహించి ఇష్టారాజ్యంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారని బాహాటంగా విమర్శలు ఉన్నాయి లబ్ధిదారులతోపాటు ప్రతిపక్ష బిజెపి వామపక్షాలైన సిపిఐ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మాస్ లైన్ యువజన సంఘాల తో పాటు ఇతర సంఘాలకు చెందిన వాళ్లు సైతం స్థానిక మున్సిపల్, రెవెన్యూ,నిర్మల్ డివిజన్ అధికారుల కార్యాలయాలతో పాటు ఏకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసిన సంఘటనలు దృష్టిలో ఉంచుకొని అప్పటి కలెక్టర్లు విచారణకు ఆదేశాలు ఇవ్వడం దీనికి కేటాయించిన వివిధ మండలాల తహసీల్దార్ లతో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగులను నిర్వహించి సర్వేలు జరిపి నివేదికలు జిల్లా కలెక్టర్లకు గతంలోనే అందించామని తెలిపిన అవి నేటికీ పూర్తికాక అసలైన లబ్ధిదారులను గుర్తించక పోవడంతో అర్హులైన లబ్ధిదారులు వామపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ ముందు నాలుగేళ్లగా నివాసముంటున్న లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలంటూ ఆందోళన చేసి అదనపు కలెక్టర్కు వినతి పత్రాలు సమర్పించారు అయితే అనర్హులను గుర్తించి ఇండ్లలో నివాసం లేక తాళం వేసి ఉన్న వారిని తొలగించాలని కోరారు చట్టపర వ్యక్తిగత అఫిడబిట్ ఆమోద పత్రం తో సర్వే చేస్తేనే అసలైన



లబ్ధిదారులు బయటపడతారని డబుల్ బెడ్ రూమ్ రాని అర్హులు గల లబ్ధిదారులతోపాటు వారికి మద్దతుగా వామపక్ష పార్టీలు పోరాడుతున్నాయి నీ మేరకు ప్రస్తుత కలెక్టర్ భవిష్ మిశ్రా నిష్పక్షపాతకంగా సర్వేలు నిర్వహించి తీరాలని అనర్హులు ఉంటే వెంటనే తొలగించాలని అధికారులకు స్పష్టంగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది ఏది ఏమైనా నిజమైన లబ్ధిదారులకు గుర్తించి వారికి ఇండ్లను కేటాయించి అనర్హులను వెంటే తొలగించి న్యాయం చేయాలని స్థానిక తాసిల్దార్ తో పాటు డివిజన్ జిల్లా స్థాయి అధికారులతో పాటు కలెక్టర్ భవిష్ మిశ్ర ను ముక్తకంఠంతో పేదలు కోరుతున్నారు

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు







పథకాల అమలుకు అర్హతే ప్రామాణికం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ,16,నవంబర్ (ప్రజాజ్యోతి): ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో సోమవారం నూతనంగా మంజూరైన చేయూత ఆసరా పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, హాజీపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మార్కెట్ కమిటీ చైర్మన్ బానేష్ లతో కలిసి హాజరై లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా, అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించి ప్రయోజనాలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, దివ్యాంగులు, డయాలసిస్ రోగులు, ఫైలేరియా, తలసేమియా, సికిల్ సెల్, హీమోఫీలియా వ్యాధిగ్రస్తులు తదితర అర్హులైన వర్గాలకు సంతృప్త స్థాయి ప్రాతిపదికన కొత్తగా ఆసరా పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 10 వేల మందికి పైగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, మంజూరైన పెన్షన్లకు సంబంధించిన ఆర్థిక ప్రయోజనాలు డిసెంబర్ నుంచి లబ్ధిదారులకు అందే అవకాశం ఉందని తెలిపారు. పెన్షన్లకు సంబంధించి కొన్ని దరఖాస్తులను పరిశీలన నిమిత్తం పెండింగ్‌లో ఉంచడం జరిగిందని, దివ్యాంగుల పెన్షన్లకు సంబంధించి సదరం సర్టిఫికెట్ సమర్పించిన అనంతరం అర్హతను పరిశీలించి పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు . వైద్య మండలి మార్గదర్శకాల ప్రకారం 40 శాతం, అంతకంటే ఎక్కువ దివ్యాంగత్వం ఉన్నవారికి మాత్రమే సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తారని, ప్రభుత్వం అందించే పెన్షన్‌తో పాటు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు, రైల్వే ప్రయాణ రాయితీలు తదితర ప్రయోజనాలు కూడా దివ్యాంగులకు వర్తిస్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలో అర్హత లేని వారు తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించడం, దివ్యాంగత్వ శాతాన్ని మార్చేందుకు ప్రయత్నించడం చేయరాదని, గతంలో దివ్యాంగుల కోటాలో ఉద్యోగాలు పొందిన వారి ధ్రువపత్రాలను తిరిగి వైద్య పరీక్షల ద్వారా పరిశీలించగా, కొంతమందికి నిర్దేశిత దివ్యాంగత్వ శాతం లేదని గుర్తించడం జరిగిందని, తప్పుడు ధ్రువపత్రాల జారీకి బాధ్యులైన వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అర్హతే ప్రధాన ప్రామాణికమని, అర్హులైన వారికి తప్పనిసరిగా ప్రయోజనాలు అందేలా చూడాలని, అనర్హులకు ఎట్టి పరిస్థితులలోనూ పథకాలు మంజూరు చేయరాదని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తదితర పథకాల అమలులో కూడా ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, అర్హత ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నవారు సంబంధిత పథకాలకు అనర్హులవుతారని వివరించారు. అర్హత ఉన్నప్పటికీ ఏ కారణం చేతనైనా పెన్షన్, ఇతర సంక్షేమ పథకాలు అందని వారు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అక్టోబర్ 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న వారిలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత సాధించేందుకు వయస్సు తదితర వివరాలలో తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ ప్రయోజనాలు కోల్పోవడమే కాకుండా, సంబంధిత వ్యక్తులు, ధ్రువీకరించిన అధికారులు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు. ప్రజలకు సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభిస్తోందని, ఈ నెల 19 నుంచి అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, రేషన్ కార్డులో నమోదైన 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తులకు ఈ పథకం ద్వారా 5 లక్షల రూపాయల బీమా రక్షణ కల్పించడం జరుగుతుందని, లబ్ధిదారులు తమ నామినీల వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు సంక్షేమ పథకాల అమలులో ఎదురయ్యే సమస్యలను ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. మొత్తం 2 వేల 509 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణీ చేయగా, అందులో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 2 వేల 261 మందికి, హాజీపూర్ మండల పరిధిలో 248 మందికి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ కార్పొరేటర్‌గా ఏడవ డివిజన్ కార్పొరేటర్ ఏల్పుల రవీందర్‌కు జాతీయ అవార్డు

ప్రజల సహకారం, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మేయర్ ధరణి మధుకర్ ప్రోత్సాహంతోనే ఈ గుర్తింపు

7 డివిజన్ కార్పొరేటర్ ఏల్పుల రవీందర్

మంచిర్యాల, 16, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ కార్పొరేటర్ ఏల్పుల రవీందర్‌కు జాతీయ స్థాయిలో ఉత్తమ కార్పొరేటర్ అవార్డు లభించింది. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో 7 డివిజన్ ప్రజలకు అందించిన సేవలను గుర్తించిన బహుజన సాహితి అకాడమీ నేషనల్ కమిటీ ఆయనను ఉత్తమ కార్పొరేటర్‌గా ఎంపిక చేసింది. ఈ మేరకు ఢిల్లీలోని కరోల్‌బాగ్ వేదికగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఏల్పుల రవీందర్ మాట్లాడుతూ, తనకు లభించిన ఈ అవార్డు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మేయర్ దర్ని మధుకర్ అందించిన సహాయ సహకారాలు, ఏడవ డివిజన్ ప్రజల ఆదరాభిమానాల ఫలితమని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో అత్యధిక మెజారిటీతో గెలిపించిన డివిజన్ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ధనిక, పేద అనే తేడా లేకుండా, కులమత భేదాలకు అతీతంగా అందరికీ సమానత్వంతో సేవలందిస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. తనకు ఈ గుర్తింపు రావడంలో కీలక పాత్ర పోషించిన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, కుటుంబ సభ్యులకు పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి జాతీయ స్థాయిలో ఉత్తమ కార్పొరేటర్‌గా తనను ఎంపిక చేసి అవార్డు అందించిన బహుజన సాహితి అకాడమీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని, నిరంతరం ప్రజాసేవలోనే ఉంటానని ఏల్పుల రవీందర్ ఆనందోత్సాహాల మధ్య తెలిపారు .



సింగరేణి భవిష్యత్తుకు కొత్త బొగ్గు గనులే జీవనాడి!

ప్రైవేటీకరణకు తలొగ్గితే ఉపాధికి గండి..

ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే!

తెలంగాణలో గుర్తించిన కొత్త బొగ్గు బ్లాకులన్నీ సింగరేణికే కేటాయించాలి

కోయగూడెం-3, శ్రావణపల్లి బ్లాకుల వేలం ప్రక్రియపై కార్మిక సంఘాల ఆందోళన


కొత్త గనులు రాకుంటే 80 వేల మంది పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికుల ఉపాధికి ముప్పు

1.20 లక్షల నుంచి 38 వేలకు పడిపోయిన పర్మినెంట్ కార్మికుల సంఖ్య

రాజకీయ జోక్యం, పేరుకుపోతున్న బకాయిలు.. సంస్థ ఆర్థిక పరిస్థితిపై ఆందోళన

కొత్త గనులతోపాటు నూతన నియామకాలు చేపట్టాల్సిన అవసరం





మంచిర్యాల, నవంబర్ 16 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రానికి దశాబ్దాలుగా ఆర్థిక వెన్నెముకగా నిలుస్తూ, లక్షలాది కుటుంబాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న సింగరేణి కాలరీస్ సంస్థ భవిష్యత్తు ఇప్పుడు కీలక దశకు చేరుకుంది. ఒకవైపు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను పెంచుకుంటూ వంద మిలియన్ టన్నుల ఉత్పత్తి దిశగా అడుగులు వేస్తున్న సంస్థ.. మరోవైపు కొత్త బొగ్గు గనుల కేటాయింపులో ఎదురవుతున్న సవాళ్లు, ప్రైవేటీకరణ ప్రయత్నాలు, తగ్గుతున్న పర్మినెంట్ కార్మికుల సంఖ్య, ఆర్థిక భారాలతో సతమతమవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో కొత్తగా గుర్తించిన బొగ్గు బ్లాకులన్నింటినీ ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికే కేటాయించాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది.

కొత్త గనుల కేటాయింపే కీలకం....

కొత్తగూడెం జిల్లాలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్-3, మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకులు ప్రస్తుతం కీలకంగా మారాయి. ఈ రెండు బ్లాకులను ప్రైవేటు సంస్థలకు కాకుండా సింగరేణికే కేటాయించాలని ఎఐటియుసి నాయకులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలంటే ఈ గనులు సింగరేణి ఆధీనంలోకి రావడం అత్యవసరమని అన్నారు .2015లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎంఎండిఆర్ చట్ట సవరణలతో బొగ్గు గనుల కేటాయింపులో వేలం విధానం అమల్లోకి వచ్చింది. గతంలో కొత్తగా గుర్తించిన బొగ్గు గనులను సింగరేణికి కేటాయించే అవకాశం ఉండగా, ప్రస్తుతం వేలంలో పాల్గొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. కోయగూడెం-3, శ్రావణపల్లి బ్లాకుల విషయంలోనూ ఈ విధానమే అమలవుతోంది. ఈ పరిణామాలు సింగరేణి భవిష్యత్తుపై ఆందోళన కలిగిస్తున్నాయి.

80 వేల మంది ఉపాధికి ముప్పు?

సింగరేణిలో కొత్త ప్రాజెక్టులు ప్రారంభం కాకపోతే భవిష్యత్తులో సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని కార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ప్రస్తుతం సంస్థలో పనిచేస్తున్న సుమారు 80 వేల మంది పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికుల ఉపాధిపై ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కొత్త గనులు ప్రారంభమైతేనే ఉత్పత్తి కార్యకలాపాలు విస్తరించడంతోపాటు యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడుతున్నాయి. ఒకప్పుడు సుమారు 1.20 లక్షలకు పైగా ఉన్న సింగరేణి పర్మినెంట్ కార్మికుల సంఖ్య ప్రస్తుతం దాదాపు 38 వేలకు పడిపోయింది. కాలక్రమేణా అనేక భూగర్భ గనులు మూతపడటం, ఓపెన్ కాస్ట్ గనుల సంఖ్య పెరగడం, కాంట్రాక్టు కార్మికులపై ఆధారపడటం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. దీనివల్ల పర్మినెంట్ ఉద్యోగాల సంఖ్య తగ్గుతూ వస్తోంది. సంస్థలో శాశ్వత ఉద్యోగ నియామకాలు పెంచాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

100 మిలియన్ టన్నుల లక్ష్యం సాధ్యమేనా?

సింగరేణి ప్రతి సంవత్సరం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశించుకుంటోంది. గత రెండేళ్లుగా నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించలేకపోయినప్పటికీ ఉత్పత్తి కొనసాగుతోంది. భవిష్యత్తులో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవాలని సంస్థ ప్రణాళికలు రూపొందిస్తోంది. అయితే ఇందుకు అవసరమైన కొత్త గనులు, మౌలిక సదుపాయాలు, సాంకేతిక అభివృద్ధి, నైపుణ్యం కలిగిన శాశ్వత కార్మిక బలం సమకూర్చుకోవడం అత్యవసరం. సింగరేణి పరిధిలో ఇంకా గణనీయమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని నిపుణులు పేర్కొంటున్న నేపథ్యంలో వాటిని సద్వినియోగం చేసుకునేలా కొత్త గనుల ఏర్పాటుపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కేవలం ఉత్పత్తి లక్ష్యాలను పెంచడం మాత్రమే కాకుండా, ఆ లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన ప్రాజెక్టులను సకాలంలో ప్రారంభించాల్సి ఉంది.

రాజకీయ జోక్యం.. ఆర్థిక భారాలు....

సింగరేణి వ్యవహారాల్లో రాజకీయ జోక్యం పెరగడం సంస్థ ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం చూపుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కార్మికులతో కుదుర్చుకున్న ఒప్పందాలను సకాలంలో అమలు చేయకపోవడం, బొగ్గు సరఫరా, విద్యుత్ వినియోగానికి సంబంధించిన బకాయిలు పేరుకుపోవడం వంటి అంశాలు సంస్థకు భారంగా మారుతున్నాయి. గత ప్రభుత్వ హయాం నుంచి పేరుకుపోయిన బకాయిలు సుమారు రూ.60 వేల కోట్లకు చేరినట్లు కార్మిక సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాలు సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించడంతోపాటు సంస్థకు రావాల్సిన ఆదాయాన్ని సకాలంలో అందించాలి. సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి కోసం కేటాయించాల్సిన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్), జిల్లా ఖనిజ నిధి (డీఎంఎఫ్టీ) నిధులను ఇతర ప్రాంతాలకు మళ్లించకుండా స్థానిక ప్రాంతాల అభివృద్ధికే వినియోగించాలనే డిమాండ్ కూడా బలంగా ఉంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం అవసరం...

సింగరేణి కాలరీస్ కంపెనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి 51 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సంస్థ పరిరక్షణ బాధ్యత రెండు ప్రభుత్వాలపైనా సమానంగా ఉంది. రాజకీయ విభేదాలు, పరస్పర విమర్శలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తేనే సింగరేణి అభివృద్ధికి మార్గం సుగమమవుతుంది. కోయగూడెం-3, శ్రావణపల్లి బ్లాకులను సింగరేణికే కేటాయించేలా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

కొత్త గనులు.. కొత్త నియామకాలు.. సంస్థకు భరోసా....

సింగరేణిని కాపాడుకోవడం అంటే కేవలం ఒక ప్రభుత్వ రంగ సంస్థను పరిరక్షించడం మాత్రమే కాదు.. తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధికి, విద్యుత్ ఉత్పత్తికి, వేలాది కార్మిక కుటుంబాల జీవనోపాధికి భరోసా కల్పించడం కూడా. అందుకోసం కొత్త బొగ్గు గనుల ఏర్పాటు, పర్మినెంట్ కార్మికుల నియామకాలు, మూతపడిన గనుల స్థానంలో ప్రత్యామ్నాయ ప్రాజెక్టులు, సంస్థ ఆర్థిక స్వావలంబనకు చర్యలు చేపట్టాలి. ప్రైవేటీకరణ వైపు అడుగులు వేయకుండా ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. కొత్త గనులు లేకుండా ఉత్పత్తి లక్ష్యాలను పెంచడం, శాశ్వత ఉద్యోగాలు కల్పించకుండా కాంట్రాక్టు వ్యవస్థపై ఆధారపడటం దీర్ఘకాలంలో సంస్థకు ప్రయోజనకరం కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సింగరేణి బతికితేనే కార్మిక కుటుంబాలకు భరోసా.. తెలంగాణకు ఆర్థిక బలం. కొత్త బొగ్గు గనుల కేటాయింపు, నూతన నియామకాలు, ప్రభుత్వాల సమన్వయంతోనే సింగరేణి భవిష్యత్తు సురక్షితం కాగలదు.

పాదయాత్ర భక్తులకు అరటి పండ్లు, నీళ్ల పంపిణీ

భక్తుల సేవలో ఉప సర్పంచ్ విట్టల్



ఆసిఫాబాద్ నవంబర్ 16 ప్రజా జ్యోతి కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలం లోని జంబుల్ ధరి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గూర్నులే విట్టల్ ఆధ్వర్యంలో లంజన్ వీర గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి (టోకిని) వారిని దర్శించుకోడానికి పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు అరటి పండ్లు మరియు నీళ్ల బాటిళ్లు పంపిణీ చేయడం జరిగింది.పాదయాత్రలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవా కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు ఉప సర్పంచ్ విట్టల్ తెలిపారు. భక్తుల సేవే దైవ సేవగా భావించి ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గూర్నులే నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల సెక్రటరీ సెండే హనుమంతు, గ్రామ పటేల్ వాడై రవీందర్, వార్డ్ మెంబెర్ బాపూరావు, హరిదాస్ కారోబార్ మరియు మహేందర్, నాందేవ్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 18న నస్పూర్ కాలనీలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్



మంచిర్యాల, 16, నవంబర్ (ప్రజాజ్యోతి):సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో శ్రీరాం పూర్ ఏరియాలో ప్రతీ నెల నిర్వహించే ఉచిత ఆయు ర్వేద వైద్య శిబిరం ఈనెల 18న నస్పూర్ కాలనీలో నిర్వహించబడుతుందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు . బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నస్పూర్ లోని మనోరంజన్ సముదాయ్ లో ఈ ఆయుర్వేద వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. హైదరాబాద్ లోని మాతా రీసెర్చ్ సెంటర్ కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ విశ్వానాథ మహర్షి గ ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వ హిస్తారని తెలిపారు. కావున సింగరేణి ఉద్యోగులు వారి కుటుం బసభ్యులు , స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకో వాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ కోరారు. దీర్ఘకాలిక వ్యాదులు అయిన బీపీ, షుగర్ లతో పాటు మలబద్దకం, పక్షవాతం, కీళ్లనొప్పులు, వెన్ను నొప్పి ఇతర వ్యాధులతో బాధపడే వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించటంతో పాటు మందులు అందజేస్తారని తెలిపారు.

పాత దుబ్బగూడలో కుమురం భీం విగ్రహ ఆవిష్కరణకు సన్నాహాలు

22న ఘనంగా మహోత్సవం

తరలిరావాలని సర్పంచ్ కోవ మోతిరాం పిలుపు



ఆసిఫాబాద్ నవంబర్ 16 ప్రజా జ్యోతి కొము రంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలం పాత దుబ్బగూడ గ్రామంలో శ్రీ కుము రం భీం విగ్రహ ఆవిష్క రణ మహోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. తేదీ 22-11-2026 ఆదివారం రోజున మధ్యాహ్నం 2 గంటలకు గ్రామంలో విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం జరుగనుందని గ్రామ సర్పంచ్ కోవ మోతిరాం తెలిపారు.ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన కుమురం భీం త్యాగాన్ని, పోరాట స్ఫూర్తిని భావి తరాలకు తెలియజేసేందుకు గ్రామంలో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఆదివాసీ పెద్దలు అధిక సంఖ్యలో తరలిరావాలని సర్పంచ్ కోవ మోతిరాం పిలుపు నిచ్చారు. విగ్రహ ఆవిష్కరణతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.

తెలంగాణ సి ఎం ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

అర్హత ఉన్న ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదన్నదే తమ ఆకాంక్ష

మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు

2509మంది చేయూత పెన్షన్ లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరి పత్రాల పంపిణీ..





మంచిర్యాల, 16, నవంబర్ (ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అర్హత ఉన్న ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదన్నదే తమ ఆకాంక్ష అని మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు స్పష్టం చేశారు . మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు సోమవారం మంచిర్యాల పట్టణంలోని పద్మ నాయక ఫంక్షన్ హాల్ లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన 2261మందికి మరియు హాజీపూర్ మండలానికి చెందిన 248 మందికి చేయూత పెన్షన్ లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరి పత్రాలను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య లతో పాటు సంబంధిత అధికారులతో కలిసి మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా మాజీ డీసీసీ అధ్యక్షురాలు మాట్లాడుతూ , మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక చొరవతో 2509 మంది లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరి పత్రాలను అందించడం జరిగిందని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసు కుంటూ, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో నిరంతరం కృషి చేస్తామని, ప్రజా సంక్షేమమే మా ప్రధాన బాధ్యత" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, సింగిల్ విండో చైర్మన్ లు రాజేశ్వరరావు తోట రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాలే రాయలింగు, మంచిర్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అర్కాల హేమలత, మంచిర్యాల పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు గజ్జల హేమలత, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచు లు , ఉప సర్పంచులు , వార్డు మెంబర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు,పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు





మంచిర్యాల, నవంబర్ 16 (ప్రజాజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్‌లో శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు .ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి కృపాకటాక్షాలతో మంచిర్యాల నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాల తో, అష్టైశ్వర్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పూదరి సునీత-ప్రభాకర్ గార్లు, ఆలయ కమిటీ సభ్యులు సురేఖ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, మంచిర్యాల జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు పూదరి తిరుపతి, మంచిర్యాల పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జల హేమలత, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

శిథిలావస్థలో పంచాయతీ భవనం.. కొత్త భవనం మంజూరు చేయాలి

40 పాత విద్యుత్ స్తంభాల స్థానంలో సిమెంట్ పోల్స్ ఏర్పాటు చేయాలి



ఆసిఫాబాద్ నవంబర్ 16 ప్రజా జ్యోతి కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలంలోని ఖమన గ్రామంలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్ గెడం సునీత, ఉప సర్పంచ్ లాహు కుమార్ సోమవారం ప్రజావాణిలో ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. సుమారు 30 ఏళ్ల క్రితం నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరిందని, ప్రస్తుతం వినియోగానికి అనుకూలంగా లేదని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన పంచాయతీ భవనాన్ని మంజూరు చేయాలని కోరారు. అలాగే గ్రామంలో సుమారు 40 పాత ఇనుప విద్యుత్ స్తంభాలు ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యపై గత ఆరు నెలలుగా విద్యుత్ శాఖ ఏఈకి పలుమార్లు వినతులు ఇచ్చినా పరిష్కారం లభించలేదన్నారు. అధికారులు స్పందించి కొత్త సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయడంతోపాటు పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

క్రికెట్ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం



తాండూర్ నవంబర్ 16 ప్రజా జ్యోతి తాండూర్ ఐబీ సర్కిల్ కార్యాలయ మైదానంలో నవంబర్ 3 నుంచి నిర్వహించిన ఐబీ ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ పోటీల విజేతలకు సోమవారం బహుమతులు అందజేశారు. సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన ఫైనల్ పోరులో కార్ల్స్ బర్గ్, సార్ల రమేష్ జట్లు తలపడగా కార్ల్స్ బర్గ్ జట్టు గెలిచి లీగ్ విజేతగా నిలిచింది. బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్లే దుర్గం చిన్నయ్య హాజరై నగదు, షీల్డులు అందజేశారు. ఈ పోటీలకు నగదు బహుమతులను ఆయనే సొంతగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి అన్ని రంగాల్లోనూ అదే పోటీ స్ఫూర్తిని చూపాలని సూచించారు. ఫైనల్ మ్యాచ్ లో బెస్ట్ ప్లేయర్ గా సాయి ఈశ్వర్, మొత్తం పోటీల వాల్యూయబుల్ ప్లేయర్ గా కానిస్టేబుల్ విజయ్ మెడల్స్ సాధించారు. 12 రోజులుగా పోటీలను నిర్వహించి విజయవంతం చేసిన నిర్వాహకులను మాజీ ఎమ్మెల్లే దుర్గం చిన్నయ్య అభినందించారు.బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బ దత్తు మూర్తి, మాజీ జడ్పిటిసి మంగపతి సురేష్ బాబు, మండల బిఆర్ఎస్ నాయకులు గట్టు సంతోష్ కుమార్, ఎలుక రామచందర్, దత్తాత్రేయ రావు, మసాడి శ్రీరాములు, బోనగిరి చంద్రశేఖర్, దుగుట శ్రీనివాస్,బోడ సతీష్, జాడి పోచం, క్రిస్టఫర్, పుప్పలా తిరుపతి, ప్రదీప్ రావు, బాబు ఖాన్, చింటూ, ఈక్బాల్, రాకేష్, బిఆర్ ఎస్ నాయకులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల పునర్నిర్మాణ పనుల భూమి పూజ

పాల్గొన్న జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు



మంచిర్యాల, 16, నవంబర్ (ప్రజాజ్యోతి):మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలేజీ రోడ్డులో ఉన్న శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల పునర్నిర్మాణ పనుల భూమి పూజ కార్యక్రమంను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మంచిర్యాల పట్టణ చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ గుండ సుధాకర్, మంచిర్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అర్కాల హేమలత, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జల హేమలత, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమెరికాలో మాజీ జడ్పిటిసి ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్ కూతురు అల్లుని వివాహ వేడుకలు



లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి) అమెరికాలో నిర్మల్ జిల్లా లక్ష్మణ చాంద మండలానికిగ చెందిన మాజీ జడ్పిటిసి, ఎంపీపీ నాయకులు అడ్వాల పద్మ -రమేష్ కూతురు స్పందన, కార్తీక్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ వివాహ వేడుకలు ఆదివారం రోజున రాత్రి సమయంలో హిందూ సాంప్రదాయ పద్ధతిలో వారి వివాహం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వారి ఇరువురి కుటుంబ సభ్యులు తల్లి దండ్రులు హాజరై పెళ్లిని హిందూ సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా జరిపించారు. ఇ రువురు యునైటెడ్ స్టేట్ లో కొలువులు చేయడం వలన వారి వివాహం అక్కడే జరగడం విశేషం. ఏడడుగుల బంధంతో ఒక్కటై నందున వారి వివాహానికి తల్లిదండ్రులు హాజరై ఆనందంతో వారిని దీవించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు బంధువులు, తోటి కుటుంబ సభ్యులు, రాజకీయ నాయకులు లక్ష్మణ చాంద గ్రామస్తులు, పలువురు ఫోన్ ద్వారా వారికి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.కార్తీక్ కళ్ళల్లో ఆనందం, స్పందన నవ్వుల్లో అనురాగం ఎప్పటికీ ఇలాగే వెలిగిపోవాలని, దూరంగా ఉన్న మా ఆశీస్సులు, ప్రేమ ఎల్లప్పుడూ ఉంటాయని, ఈ శుభదినాన మొదలవుతున్న మీ ప్రయాణం కోటి వెలుగులతో విరజమ్మాలని స్పందన తల్లిదండ్రులు రమేష్,పద్మ కోరుకుంటూ వారిని దీవించారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్



ఖానాపూర్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి) మానవాళిలో దైవభక్తి ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత నెలకొంటుందని నిర్మల్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రితీష్ రాథోడ్ అన్నారు ఖానాపూర్ మండలం రాజురా గ్రామంలో శ్రీశ్రీశ్రీ శివ మార్కండేయ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవంలో సోమవారం పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవభక్తి, ఆధ్యాత్మిక చింతన మానసిక ప్రశాంతతను, ఆత్మవిశ్వాసాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. ఖానాపూర్ నియోజకవర్గం శాంతి సౌభాగ్యాలతో మెలగాలని శివుని ప్రార్థించినట్లు తెలిపారు అనంతరం రితేష్ రాథోడ్ ని గ్రామ సర్పంచ్ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు.

విదేశీ నేత వ్యాఖ్యలపై విచారణ చేపట్టాలి

భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న జియాకోమో ఫిలిబెక్ వీసా నిబంధనలు ఉల్లంఘించారా?

ఎస్పీకి ఫిర్యాదు చేసిన బీజేపీ నాయకులు



ఆసిఫాబాద్, నవంబర్ 16 ప్రజా జ్యోతి హైదరాబాద్‌లో ఈ నెల 14న నిర్వహించిన భారత్ సమ్మిట్--2026లో పాల్గొన్న యూరోపియన్ సోషలిస్టుల పార్టీ (పీఈఎస్) ప్రధాన కార్యదర్శి జియాకోమో ఫిలిబెక్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు అందజేశారు.సమ్మిట్‌లో ఫిలిబెక్ 'ఓట్ చోర్.. గద్దీ ఛోడ్' అనే రాజకీయ నినాదాన్ని ప్రస్తావించడంతోపాటు, దానిని ఆంగ్లంలో అనువదించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. విదేశీ రాజకీయ సంస్థకు చెందిన నాయకుడు భారత అంతర్గత రాజకీయ అంశాలపై వ్యాఖ్యలు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫిలిబెక్ ఏ తరహా వీసాపై భారత్‌కు వచ్చారు? సమ్మిట్‌లో పాల్గొనేందుకు నిబంధనల ప్రకారం అనుమతి ఉందా? కేంద్ర విదేశాంగ, హోంశాఖల నుంచి అవసరమైన అనుమతులు పొందారా? అనే అంశాలపై విచారణ జరపాలని కోరారు. వీసా దరఖాస్తులో పర్యటన ఉద్దేశాన్ని సక్రమంగా వెల్లడించారా? కార్యక్రమ నిర్వాహకులు, స్పాన్సర్లు, సమన్వయకర్తల పాత్ర ఏమిటి? అనే విషయాలను కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం, ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే శంకర్, కాంద్రే విశాల్, రామగిరి విశాల్, దేబటి శ్రీనివాస్, అనురాధ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

-- ప్రజా అవసరాలకు వినియోగించాలి జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి.

సర్వే నంబర్ 87లోని ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడి, ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలి

బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి) మంచిర్యాల జిల్లా నాయకులు

మంచిర్యాల, 16, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పట్టణ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 87లోని ప్రభుత్వ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని, ప్రజా అవసరాలకు మరియు ప్రభుత్వ ఆదాయాభివృద్ధికి ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి) పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ లు డిమాండ్ చేశారు ఈ మేరకు సోమం జిల్లా కలెక్టర్ ని కలసి కోరారు. మంచిర్యాల పట్టణంలో ప్రభుత్వానికి చెందిన విలువైన భూములు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగ పడాల్సి ఉండగా, వాటి పరిరక్షణపై తగిన శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా సర్వే నంబర్ 87లో ఉన్న ప్రభుత్వ భూమి విషయంలో సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. సదరు ప్రభుత్వ భూమిలో ప్రస్తుతం ఎ1 హోటల్ ప్రక్కన కొనసాగుతున్నట్లు తెలుస్తోందని, ఈ భూమికి సంబంధించిన వివాదాలు కోర్టులో ఉన్నట్లు సమాచారం ఉందని, కోర్టు కేసుల పరిష్కారం కాకముందే కొందరు వ్యక్తులు ఈ భూమిని అన్యాక్రాంతం చేసుకునేందుకు ప్రయత్నిస్తూ, బ్లూ షీట్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి పరిణామాలు భవిష్యత్తులో ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఇబ్బందులు కలిగించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చెందిన భూములను కొంతమంది వ్యక్తుల స్వప్రయోజనాల కోసం కాకుండా, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా వినియోగించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటం మాత్రమే కాకుండా, వాటిని ప్రజలకు మేలు చేసే అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరడంతో పాటు స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో సర్వే నంబర్ 87లోని ప్రభుత్వ భూమిపై అధికారులు ప్రత్యేక విచారణ జరిపి, కింది చర్యలు చేపట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు అంబేద్కర్ స్టడీ సెంటర్ ఏర్పాటు: సర్వే నంబర్ 87లోని ప్రభుత్వ భూమిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టడీ సెంటర్‌ను ఏర్పాటు చేసి, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు పోటీ పరీక్షల శిక్షణ, గ్రంథాలయ సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. చిరు వ్యాపారులకు దుకాణాల ఏర్పాటు: పట్టణంలోని చిరు వ్యాపారులు, నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి చిన్న చిన్న దుకాణాలు ఏర్పాటు చేసి, వారి జీవనోపాధికి శాశ్వత మార్గం కల్పించాలి. తద్వారా స్వయం ఉపాధిని ప్రోత్సహించి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. ప్రజా అవసరాలకు ఉపయోగపడే నిర్మాణాలు: స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగిన అభివృద్ధి నిర్మాణాలు చేపట్టాలి. వాటి ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రభుత్వానికి కూడా ఆదాయం సమకూరే విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు ప్రభుత్వ భూమికి హద్దుల నిర్ధారణ: సర్వే నంబర్ 87లోని ప్రభుత్వ భూమిని సంబంధిత రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సర్వే నిర్వహించి, ప్రభుత్వ భూమి సరిహద్దులను గుర్తించి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని, అక్రమ ఆక్రమణలపై చర్యలు: ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తుల వివరాలను పరిశీలించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలి. కోర్టులో ఉన్న కేసుల స్థితిగతులను పరిశీలించి, న్యాయపరమైన ప్రక్రియకు అనుగుణంగా ప్రభుత్వ భూమిని పరిరక్షించాలన్నారు మంచిర్యాల పట్టణ అభివృద్ధికి ప్రభుత్వ భూములు ఎంతో కీలకమైనవని, వాటిని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైతే భవిష్యత్తులో ప్రజా అవసరాల కోసం స్థలం లభించని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. బిఎస్పి పార్టీ ఎల్లప్పుడూ పేదలు, బడుగు బలహీన వర్గాలు, నిరుపేద కుటుంబాలు, చిరు వ్యాపారులు, నిరుద్యోగ యువత మరియు



అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడుతుందని తెలిపారు. అన్ని పార్టీలకు అతీతంగా ప్రజా ప్రయోజనాలే ప్రధాన లక్ష్యంగా ఈ ప్రభుత్వ భూమిని కాపాడి, అంబేద్కర్ స్టడీ సెంటర్‌తో పాటు ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు కావున జిల్లా కలెక్టర్ ఈ విషయంపై తక్షణమే స్పందించి, సంబంధిత అధికారులతో సమగ్ర విచారణ జరిపించి, సర్వే నంబర్ 87లోని ప్రభుత్వ భూమిని పరిరక్షించి ప్రజా ప్రయోజనాలకు వినియోగించేలా తగిన చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు . ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి కాదాసి రవీందర్,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, ఈ సి మెంబర్ ఎండి మాతిన్ ఖాన్,మంచిర్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ పెట్టం చంద్రశేఖర్, మంచిర్యాల నియోజకవర్గం అధ్యక్షులు బండారి రాజ్ కుమార్,చెన్నూర్ నియోజకవర్గం ఇంచార్జి దుర్గం గంగారాం,నియోజకవర్గం అధ్యక్షులు గాజుల శంకర్, మందమర్రి మండలం అధ్యక్షులు ఎండి రహీం బాబా, నాయకులు చింతల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.50 లక్షలు మంజూరు

నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి

సోన్, నవంబర్16(ప్రజా జ్యోతి): మండలంలోని కడ్తాల్ గ్రామంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 50 లక్షలు మంజూరైనట్లు బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆలయాన్ని సందర్శించిన ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ గురుస్వామి నర్సారెడ్డి, ట్రస్ట్ సభ్యులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న ఆలయ అభివృద్ధి పనుల కోసం రూ. 50 లక్షలు మంజూరు చేయించగా, ప్రస్తుతం రూ. 39.80 లక్షలు నికరంగా అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. మంజూరైన నిధులతో అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆలయం పక్కన షెడ్డు నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనుల కోసం అదనపు నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నో ఏళ్లుగా అయ్యప్ప స్వామి సేవలో నిమగ్నమై, ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న గురుస్వామి నర్సారెడ్డి సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి చెనిగారపు చిన్నయ్య, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యం చంద్రకాంత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, బీజేపీ నాయకులు రాంనాథ్, రమణారెడ్డి, జమాల్, సరిగెల గంగన్న, సాదం అరవింద్, హరీష్ రెడ్డి, జుట్టు దినేష్, కందుల హరీష్, సాత్విక్, జాఫ్రాపూర్ గ్రామ సర్పంచ్ రాజు రెడ్డి, అయ్యప్ప



స్వాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు శిబిరాలను పకడ్బందీగా నిర్వహించాలి





అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి శిబిరాలను విజయవంతం చేయాలి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 16 ,(ప్రజాజ్యోతి) నిర్మల్ జిల్లావ్యాప్తంగా ఈ నెల 19న నిర్వహించనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు శిబిరాలను పకడ్బందీగా, విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి శిబిరాల ఏర్పాట్లు, నమోదు ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఒకేరోజు నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పథకానికి సంబంధించిన పూర్తి అవగాహన క్షేత్రస్థాయి అధికారులకు ఉండాలని, కుటుంబ సభ్యుల వివరాలు, నామినీ, వయస్సు, బంధుత్వ వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని స్పష్టం చేశారు.నమోదు ప్రక్రియతో పాటు డిజిటలైజేషన్‌లోనూ పొరపాట్లకు తావులేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. శిబిరాల నిర్వహణకు అవసరమైన కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు. ప్రతి శిబిరంలో టెంట్లు, కుర్చీలు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖల క్షేత్రస్థాయి అధికారులు శిబిరాలకు తప్పనిసరిగా హాజరై ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు బీమా భరోసా కల్పించే ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవ రావు, సీపీఓ గంగారెడ్డి, డీపీఓ శ్రీనివాస్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి దయానంద్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక శ్రద్ధ

అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలి



ఆసిఫాబాద్, నవంబర్ 16: ప్రజా జ్యోతి ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, గోయెగావ్‌లో కొనసాగుతున్న మిషన్ అమృత్ జల్ పనులు, ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని ప్రీ-ప్రైమరీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అమలవుతున్న 'విద్యా ప్లస్' బోధనా విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలు, విద్యా ప్రమాణాలపై వివరాలు తెలుసుకున్నారు. డిజిటల్, ఆధునిక బోధనా పద్ధతుల ద్వారా నాణ్యమైన విద్య అందించాలని, ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.అనంతరం గోయెగావ్‌లో మిషన్ అమృత్ జల్ పనుల పురోగతి, నిర్మాణ నాణ్యతను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులను గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ప్రీ-ప్రైమరీ పాఠశాలలో చిన్నారులకు అందిస్తున్న విద్యాబోధన, మౌలిక సదుపాయాలు, పౌష్టికాహార పంపిణీని పరిశీలించారు. చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధిపై శ్రద్ధ చూపాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీల్లో సంబంధిత విద్యాశాఖ, స్థానిక సంస్థల అధికారులు పాల్గొన్నారు.

బాధితుల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి: ఎస్పీ నితికా పంత్



ఆసిఫాబాద్, నవంబర్ 16 ప్రజా జ్యోతి బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటికి చట్టపరమైన పరిష్కారం చూపించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలు, ఫిర్యాదులను ఎస్పీకి నేరుగా వివరించారు. ఫిర్యాదులను సావధానంగా విన్న ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితుల ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, నిర్ణీత సమయంలో విచారణ పూర్తి చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీసుశాఖ నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ నితికా పంత్ కోరారు.

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా తాండూర్ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా వేడుకలు

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర కీలకం: ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కస్తూరి శ్రీహరి



తాండూర్: నవంబర్ 16 ప్రజాజ్యోతి జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని తాండూర్ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కస్తూరి శ్రీహరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం కస్తూరి శ్రీహరి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా రంగం నాలుగో స్తంభంగా కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో, ప్రజలకు వాస్తవాలను తెలియజేయడంలో పాత్రికేయుల బాధ్యత ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా జర్నలిస్టులు నిష్పక్షపాతంగా, నిజాయితీతో ప్రజల పక్షాన నిలబడి వార్తలు అందించాలని సూచించారు. సమాజ అభివృద్ధికి పాత్రికేయులు తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, క్లబ్ సభ్యులు కొడిమల శ్రీకాంత్, ఎల్కా తిరుపతి పాల్గొన్నారు.

సాగునీటి కోసం రైతు ఆత్మహత్యాయత్నం!

అధికార పార్టీ అండతోనే తన పొలానికి నీరు రాకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన



చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 16 (ప్రజాజ్యోతి):కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామంలో సాగునీటి వివాదం ఓ రైతును ఆత్మహత్యాయత్నానికి దారితీసింది. తన పొలానికి చెరువు నీరు అందకుండా కొందరు అడ్డుకుంటున్నారని, అధికార పార్టీ అండతో తనకు అన్యాయం జరుగుతోందని రైతు వేముగంటి సమ్మిరెడ్డి ఆరోపించారు.గత వారం రోజులుగా సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారుల చుట్టూ తిరిగినా ఎవరూ పట్టించుకోలేదని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడటంతో తీవ్ర మనస్తాపానికి గురైన సమ్మిరెడ్డి, సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్, నవంబర్ 16 ప్రజా జ్యోతి ప్రజావాణిలో వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, డీఆర్ఓ దాసరి వేణుతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా వృద్ధాప్య పింఛన్, ఇందిరమ్మ ఇల్లు, రెండు పడక గదుల ఇల్లు, ఆశా కార్యకర్తగా ఉపాధి కల్పించాలని పలువురు వినతులు సమర్పించారు. భూ పంపిణీలో జరిగిన అన్యాయంపై విచారణ జరిపి న్యాయం చేయాలని, వ్యవసాయ భూములకు బావులు, బోర్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని గిరిజనులు కోరారు. పిల్లల ప్రజావాణిలో వావుదాం గ్రామ విద్యార్థులు తమ పాఠశాలకు నూతన భవనం, తాగునీరు, వంటశాల, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మరో విద్యార్థిని జిల్లాలోని గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పించాలని కోరింది.అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌ను తొలగించాలి

గత ప్రిన్సిపాల్‌నే తిరిగి కొనసాగించాలి

కలెక్టరేట్ ఎదుట వైద్య విద్యార్థుల వినూత్న నిరసన



ఆసిఫాబాద్, నవంబర్ 16 ప్రజా జ్యోతి ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌ను తొలగించి, గతంలో విధులు నిర్వహించిన ప్రిన్సిపాల్‌నే తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేస్తూ వైద్య విద్యార్థులు ఆందోళనకు దిగారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట తలకు పాలిథిన్ కవర్లు ధరించి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నియామకంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన విద్యార్థులు, గతంలో పనిచేసిన ప్రిన్సిపాల్‌ను తిరిగి నియమించాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమ సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని కోరారు. విద్యార్థుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ప్రిన్సిపాల్ నియామకంపై తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, కళాశాల నిర్వహణను దృష్టిలో ఉంచుకొని తమ డిమాండ్‌ను పరిశీలించాలని కోరారు. తమ ఆందోళనను అధికారులు పట్టించుకోకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. పెద్ద సంఖ్యలో వైద్య విద్యార్థులు నిరసనలో పాల్గొనడంతో కలెక్టరేట్ పరిసరాల్లో కొద్దిసేపు సందడి నెలకొంది.

జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సుర్పం అనిత

నియామక ఉత్తర్వులు ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రవెల్లి సువర్ణ



ఆసిఫాబాద్ నవంబర్ 16 ప్రజా జ్యోతి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కాగజ్‌నగర్ మండలం మాలిని గ్రామానికి చెందిన సుర్పం అనిత నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రవెల్లి సువర్ణ ఆమె నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు పనిచేస్తూ జిల్లాలో మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయడంతో పాటు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అలకా లాంబా, రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రవెల్లి సువర్ణకు కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయంగా తనకు అండగా నిలిచి ప్రోత్సహిస్తున్న మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బి. అదితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

బెజ్జూర్‌లో క్రీడా ప్రాంగణం, మినీ స్టేడియం ఏర్పాటు చేయాలి

ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేసిన గ్రామ యువకులు



బెజ్జూర్ నవంబర్ 16(ప్రజాజ్యోతి): బెజ్జూర్ గ్రామంలో క్రీడా ప్రాంగణం, మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన యువకులు సోమవారం ప్రజావాణిలో మండల నోడల్ అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గ్రామంలో ఆటలు ఆడేందుకు సరైన క్రీడా మైదానం లేకపోవడంతో యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం రోడ్లపై, ఖాళీ స్థలాల్లో ఆటలు ఆడాల్సి వస్తోందని, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో క్రీడా ప్రాంగణం, మినీ స్టేడియం ఏర్పాటు చేస్తే యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెరగడంతో పాటు శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతిభావంతులైన క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించేందుకు మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.సంబంధిత అధికారులు స్పందించి బెజ్జూర్ గ్రామంలో క్రీడా ప్రాంగణం, మినీ స్టేడియం ఏర్పాటుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని యువకులు కోరారు.

నేడు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే , నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ పర్యటన .



ఖానాపూర్ నవంబర్ 16 (ప్ర జా జ్యోతి) ఖానాపూర్ నియోజ కవర్గం లోని మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పను ల నిమిత్తం ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ మంగళవారం పర్యటించనున్నారు ఉదయం 10 గంటలకు ఖానాపూర్ మండలం సుర్జాపూర్ గ్రామం లో వివో బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ ఉదయం 10:30కు మస్కాపూర్ గ్రామంలో వివో బిల్డింగ్, మున్నూరు కాపు సంఘ భవనానికి పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ అనంతరం ఖానాపూర్ పట్టణ ఏడవ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ఉదయం 11 గంటల 30 నిమిషాలకు ఖానాపూర్ పట్టణంలో బుడగ జంగం , ఖురేషి, మాల, గోసంగి, వడ్డెర.కమ్యూనిటీ హాల్ ల నిర్మాణానికి భూమి పూజ మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు ఖానాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నూతన పెన్షన్లు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తారని పార్టీ వర్గాలు తెలిపారు మధ్యాహ్నం 2 గంటలకు ఖానాపూర్ మండలం సింగపూర్ గ్రామంలో వివో బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు దాసు నాయక్ తండాలో వి వో బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ మధ్యాహ్నం 3 గంటల కు ఖానాపూర్ మండలం ఎర్వ చింతల్, కొలంగూడ, గ్రామాలలో వివో భవనాల నిర్మాణానికి భూమి పూజ పాత ఎల్లాపూర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని ముందస్తు సమాచారం అధికారులు, పోలీసులు, విలేకరులు, కాంగ్రెస్ కార్యకర్తల సమాచార నిమిత్తం ప్రకటిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి

ఈసీఎల్‌లో స్వచ్ఛంద పదవీ విరమణ పథకం--2026 ప్రకటన

డిసెంబర్ 1 నుంచి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

45 ఏళ్లు నిండిన నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు అవకాశం

రెండు విధాలుగా లెక్కించి తక్కువ మొత్తాన్ని ఎక్స్‌గ్రేషియాగా చెల్లింపు

మంచిర్యాల, 16, నవంబర్ (ప్రజాజ్యోతి): కోల్ ఇండియా లిమిటెడ్ అనుబంధ సంస్థ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఈసీఎల్) తన నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు, వర్క్‌మెన్ కోసం స్వచ్ఛంద పదవీ విరమణ పథకం--2026 (వీఆర్ఎస్)ను సోమవారం ప్రకటించింది. ఈ మేరకు ఈసీఎల్ జనరల్ మేనేజర్ (పర్సనల్) కార్యాలయం నవంబర్ 16న నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హులైన ఉద్యోగులు డిసెంబర్ 1 నుంచి 31 వరకు ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ లిమిటెడ్ (ఐ ఆర్) నోటిఫికేషన్ జారీ చేశారు . ఈ పథకానికి ఈసీఎల్‌లో శాశ్వత ఉద్యోగులుగా పనిచేస్తున్న నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు, దరఖాస్తు చేసే నాటికి కనీసం 45 ఏళ్ల వయస్సు పూర్తిచేసిన వారు అర్హులుగా తెలిపారు .

రెండు విధాలుగా ఎక్స్‌గ్రేషియా లెక్కింపు

వీఆర్ఎస్ తీసుకునే ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని రెండు విధాలుగా లెక్కిస్తారు. ఉద్యోగి పూర్తిచేసిన ప్రతి సంవత్సరం సర్వీసుకు 35 రోజుల బేసిక్ పే, డీఏ చొప్పున ఒక విధంగా, సాధారణ పదవీ విరమణ వయస్సు 60 ఏళ్లు వచ్చే వరకు మిగిలి ఉన్న ప్రతి సంవత్సరం సర్వీసుకు 25 రోజుల బేసిక్ పే, డీఏ చొప్పున మరో విధంగా లెక్కిస్తారు. ఈ రెండు లెక్కల్లో ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని మాత్రమే ఒకేసారి చెల్లిస్తారు. నెల జీతాన్ని 30 రోజుల ప్రాతిపదికన లెక్కిస్తారు. వేతన సవరణకు సంబంధించి చిన బకాయిలు చెల్లించబోమని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు.

ఇతర ప్రయోజనాలు కూడా వర్తింపు

ఎక్స్‌గ్రేషియాతో పాటు కంపెనీ నిబంధనలు, ఎన్‌సీడబ్ల్యూఏ ప్రకారం ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యు టీ, సంపాదిత సెలవుల నగదీకరణ, అర్హత మేరకు సెటిలింగ్ అలవెన్స్, పెన్షన్ ప్రయో జనాలు, పదవీ విరమణ అనంతర వైద్య సదుపాయాలు, ఇతర బకాయిలు చెల్లిస్తా రు. కంపెనీ క్వార్టర్‌ను ఖాళీ చేయాలనే నిబంధనకు లోబడి సెటిలింగ్ అలవెన్స్ వర్తిస్తుంది.

కొన్ని విభాగాలకు మినహాయింపు

డిపార్ట్‌మెంటల్ విచారణలు లేదా విజిలెన్స్ కేసులు పెండింగ్‌లో ఉన్నవారు, బాండెడ్ సర్వీసు నిబంధనలకు లోబడి పనిచేస్తున్నవారు ఈ పథకానికి అర్హులు కారు. అలాగే సంస్థాగత, కార్యాచరణ అవసరాల దృష్ట్యా కీలకమైన పోస్టులుగా గుర్తించిన విభాగాలతో పాటు మైనింగ్ సూపర్‌వైజరీ సిబ్బంది, సర్వేయర్లు, అకౌంటెంట్లు, ఫార్మసిస్టులు, ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్లు, నర్సింగ్ సిబ్బంది, సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్లకు ఈ పథకం వర్తించదని తెలిపారు .

ఆమోదాధికారం యాజమాన్యానిదే ..

వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసినంత మాత్రాన పదవీ విరమణకు హక్కు



లభించదని, దరఖాస్తుల ఆమోదంపై తుది అధికారం ఈసీఎల్ డైరెక్టర్ (హెచ్ఆర్)కు ఉంటుందని నోటిఫికేషన్ స్పష్టం చేసింది. ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఆధారంగా పరిశీలన చేపడతారు. ఒకసారి దరఖాస్తు ఆమోదం పొందిన తర్వాత ఉద్యోగి తన నిర్ణయాన్ని మార్చుకునేందుకు అవకాశం ఉండదు. పథకాన్ని ఏ దశలోనైనా ఉపసంహరించుకునే హక్కు యాజమాన్యానికి ఉంటుందని వివరించారు . డిసెంబర్ 1న ప్రత్యేక వీఆర్ఎస్ ఆన్‌లైన్ పోర్టల్ ప్రారంభం కానుండగా, డిసెంబర్ 31 చివరి తేదీగా నిర్ణయించారు. ఈ పథకంపై ఉద్యోగులకు అవగాహన కల్పించాలని అన్ని ఏరియా జనరల్ మేనేజర్లు, హెచ్ఆర్ మేనేజర్లు, సంబంధిత విభాగాలకు యాజమాన్యం ఆదేశాలు జారీ అయన జారీ చేశారు .

కే.శే. శ్రీ కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

మూడు నెలల ఉచిత ఎస్సై, కానిస్టేబుల్, ఫారెస్ట్ శిక్షణ విజయవంతం..

ముగింపు కార్యక్రమంలో 200 మంది అభ్యర్థులకు(11 పుస్తకాల సెట్) పంపిణీ



మంచిర్యాల, 16, నవంబర్ (ప్రజాజ్యోతి): ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, కొక్కిరాల సురేఖ ల ఆధ్వర్యంలో కే.శే. శ్రీ కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సదుద్దేశంతో నిర్వహించిన మూడు నెలల ఉచిత ఎస్సై, కానిస్టేబుల్, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణ కార్యక్రమంలో అభ్యర్థులకు మూడు నెలల పాటు నాణ్యమైన శిక్షణతో పాటు ఉచిత భోజన సదుపాయం కూడా కల్పించడం జరిగింది. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఆర్థిక భారం లేకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని పలువురు తెలిపారు . ఈ శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా సోమవారం అభ్యర్థులకు పోటీ పరీక్షల సన్నద్ధతకు ఎంతగానో ఉపయోగపడే 11పుస్తకాల సెట్ ను మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ సురేఖ ప్రేమ్ సాగర్ రావు అందజేశారు. ఈ సందర్భంగా యువతకు విద్యా, ఉద్యోగ రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పిస్తూ, నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు , సురేఖ లకు అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు. యువతకు సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన శిక్షణ, అవసరమైన పుస్తకాలు అందిస్తే ప్రభుత్వ ఉద్యోగాల సాధన సాధ్యమేనని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, కార్పొరేటర్లు, కోచింగ్ సెంటర్ కన్వీనర్ శరత్ , విన్నర్స్ ఐకాన్ స్టడీ సర్కిల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్లతో పేదలకు ఆర్థిక భరోసా



మంచిర్యాలరూరల్ నవంబర్16(ప్రజాజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల పట్టణంలోని 15వ డివిజన్‌లో లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.15 వ డివిజన్ కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్ అధ్యక్షతన డివిజన్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు పాల్గొన్నారు.ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పింఛన్లు పేద,బలహీన వర్గాలకు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందించేందుకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశానికి డివిజన్ పరిధిలోని లబ్ధిదారులను తీసుకెళ్లారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నార్ల మహేందర్‌తో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు సేవలు చేసే ఏకైక సంస్థ వాసవి క్లబ్స్

ఇంటర్నేషనల్ వాసవిక్లబ్స్ మాజీ అంతర్జాతీయ అధ్యక్షుడు పాత సుదర్శన్....

ఘనంగా ముగిసిన 107 ఎ జిల్లా ప్రాంతీయ సదస్సు...



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 16 ప్రజా జ్యోతి గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయిలో నిరుపేదలకు అండగా నిలుస్తు సేవా కార్యక్రమాలను నిరాటంకంగా ఇంటర్నేషనల్ వాసవిక్లబ్స్ నిర్వహిస్తు న్నట్లు అంతర్జాతీయ వాసవిక్లబ్స్ మాజీ అధ్యక్షుడు, కార్యాలయ, మెంబర్షిప్ గ్రోత్ చైర్మన్ పాత సుదర్శన్ అన్నారు. ఆదివారం రాత్రి మంచిర్యాల శ్రీనివాస గార్డెన్స్లో పుల్లూరీస్ 9వ డిస్టిక్ డిస్కాన్ కార్యక్రమం జిల్లా 107 గవర్నర్ పుల్లూరి బాలమోహన్ ఆధ్వర్యంలో జరుగగా ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లా 107 పరిధిలో మంచిర్యాల, ఆసిఫాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలోని 47 వాసవిక్లబ్స్ తమ వంతు సేవా కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహిస్తున్నాయని అభినందించారు. వాసవిక్లబ్స్ బాధ్యులు నిరుపేదలకు అండడగా నిలుస్తుంటే వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా సభ్యులలో అనుకోకుండా మరణించిన పేదల కోసం మహాప్రస్తానం ద్వారా 25 వేల ఆర్థిక సాయం, నిరుపేదల అడపిల్ల పెళ్ళికి 25 వేల కళ్యాణలక్ష్మి ఆర్థిక సాయం, చిరువ్యాపారులకు వడ్డి లేని 25 వేల రుణ సదుపాయం, సరస్వతి పథకం ద్వారా నిరుపేద విద్యార్థులకు లక్ష నోటు పుస్తకాల ను అందజేశామని గుర్తుచేశారు. వీటితో పాటు అవసరము ఉన్న చోట పర్మినెంటు ప్రాజెక్టులను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటు లో నిస్వార్థంగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సంవత్సరం పాటు సేవలను అందించిన వాసవిక్లబ్ల సభ్యులు ఉత్తమ అవార్డులను అందజేశారు. అలాగే 2027 సంవత్సరం నూతన గవర్నర్గా ఎన్నికైన పబ్బ అరుణ తన క్యాబినెట్ టీంతో ప్రమాణస్వీకారంను ప్రస్తుత గవర్నర్ బాల మోహన్ చేయించారు. ఈ డిస్కాన్ కార్యక్రమంలో అంతర్జాతీయ అబ్జర్వర్ సుగ్గుల ప్రసన్నకుమార్, కాన్ఫరెన్స్ ఛైర్మన్ ముక్తా శ్రీనివాస్, ఎన్నికల అధికారి కొండ చంద్ర శేఖర్, ఇంటర్నేషనల్ అధికారులు సిరిపురం రాజేశ్, రేణికుంట్ల శ్రీనివాస్, సిరిపురం సత్యనారాయణ, ఎకిరాల శ్రీనివాస్, కలికోట శ్రీనివాస్, బాల సంతోష్, జంధ్యం మాధవి, జిల్లా గవర్నర్ పుల్లూరి అరుణ బాలమోహన్, క్యాబినెట్ అధికారులు ఎల్లంకి ప్రదీప్, కేశెట్టి వంశీకృష్ణ, కొంకుముట్టి వెంకటేశ్, వుత్తూరి రమేష్, రీజియన్ చైర్మన్, జోన్ చైర్మన్లు, జిల్లా అధికారులు, అన్ని వాసవిక్లబ్ల అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు వాసవిక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాల పెంపునకు ప్రతి ష్ఠాత్మక విద్యాసంస్థల సందర్శన







మైసూర్ ఆర్ఐఇ, బెంగళూ రు ఐఐఎంను సందర్శించనున్న పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు

జెండా ఊపి పర్యటనను ప్రా రంభించిన జిల్లా కలెక్టర్ రా జర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 16,(ప్రజా జ్యోతి) జిల్లాలోని 24 పీఎంసీ పాఠ శాలల ప్రధానోపాధ్యాయు లు, ఈ ఎం ఓ తో కలిసి ప్ర తిష్ఠాత్మక విద్యాసంస్థలైన మైసూర్లోని ఆర్ఐఇ, బెం గళూరులోని ఐఐఎం సంద ర్శనకు సోమవారం బయ లుదేరా రు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా క్యాంపు కార్యాలయ ప్రాంగణంలో పర్యటనకు వెళ్లే బస్సును జెండా ఊపి ప్రారంభించారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ప్రతిష్ఠాత్మక విద్యాసం స్థల సందర్శనతో ప్రధానోపా ధ్యాయులకు ఆధునిక బోధ నా పద్ధతులు, పాఠశాల ని ర్వాహణ, నాయకత్వ లక్ష ణాలపై అవగాహన పెరుగు తుందని పేర్కొన్నారు. ఈ ప ర్యటనలో నేర్చుకున్న నూత న విధానాలను జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ లు చేసి, విద్యార్థుల సమగ్ర వికాసానికి, విద్యా ప్రమాణా ల మెరుగుదలకు కృషి చే యాలని సూచించారు. ఈ నెల 17న మైసూర్ లోని ఆర్ ఐ ఐ లో ఆంగ్ల భాష బోధనలో ఆధునిక పద్ధతు లు, పిల్లలకు సులభంగా ఆంగ్లం నేర్పించే విధానాలపై శిక్షణ పొందను న్నారు. విద్యార్థుల్లో నాయక త్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాల పెంపునకు అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించనున్నారు. 18న బెంగళూరులోని ఐఐ ఎంను సందర్శించి, పాఠశాలలకు, సమాజానికి మధ్య సంబంధాలను బలోపేతం చేయడం, సమాజ భాగస్వా మ్యాన్ని పాఠశాల విద్యలో పెంపొందించడం, సమర్థవం తమైన నాయకత్వ లక్షణా లను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక శిక్షణ పొందనున్నా రు. అనంతరం అదే రోజు ఆదిలాబాద్కు తిరుగు ప్ర యాణం కానున్నారు.ఈ కా ర్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, ఎస్ ఎఫ్ ఈ ఓ అశోక్, సెక్టోరల్ అధికారులు, డీ వై ఎస్ ఓ దయానంద్ రెడ్డి తదితరు లు పాల్గొన్నారు.

మంచిర్యాలలో ఈ నెల 19న మినీ జాబ్ మేళా

30 ఉద్యోగాల భర్తీకి అవకాశం

మంచిర్యాల, 16,నవంబర్ (ప్రజాజ్యోతి):మంచిర్యాల జిల్లా నిరు ద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 19న మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఏ. రవికృష్ణ తెలిపారు. ఉదయం 10.30 గంటలకు మంచిర్యాలలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలో ఉన్న మోడల్ కెరీర్ సెంటర్లో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ జాబ్ మేళాలో భారత్ ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ లిమిటెడ్ సంస్థ ద్వారా 30 ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, ట్రైనీ ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులకు పురుషులు, మహిళలు అర్హులు. ఇంటర్మీడియట్, డిప్లొమా, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై, 19 నుంచి 30 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన వారికి సంవత్సరానికి రూ.1.8 లక్షల నుంచి రూ.2.5 లక్షల వరకు వేతనంతో పాటు పీఎఫ్, ప్రయాణ భత్యం, వైద్య సదుపాయాలు, ప్రోత్సాహకాలు అందించనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7680899399, 9705820030, 8333059029 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి కోరారు.

ఖేలో ఇండియాపై విస్తృత ప్రచారం చేపట్టాలి

మండలాలు, మున్సిపాలిటీల్లో ర్యాలీలు, ఫ్లెక్సీల ఏర్పాటు





ఆసిఫాబాద్, నవంబర్ 16 ప్రజా జ్యోతి రాష్ట్రంలో డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా క్రీడా కార్యక్రమంపై జిల్లాలో విస్తృత ప్రచారం చేపట్టాలని కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, క్రీడల శాఖ కార్యదర్శి వాణి ప్రసాద్ తదితరులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతను క్రీడారంగంలో ప్రోత్సహించేందుకు ఖేలో ఇండియా కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించి క్రీడాకారులు, యువజన సంఘాలను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేయాలని తెలిపారు. మండల కేంద్రాలు, మున్సిపాలిటీల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఖేలో ఇండియా ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమ విజయవంతానికి అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా యువజన సేవలు, క్రీడల శాఖ అధికారి అశ్వక్ అహ్మద్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కైలాస్ టేక్డిలో కార్తీక శోభ



బోథ్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) మండలంలోని కైలాస్ టేకిడి శివాలయమంతా శివనామ స్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా కైలాస్ టేక్డి శివాలయానికి వివిధ ప్రాంతాల నుంచి గణనీయంగా భక్తుల తాకిడి పెరిగి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంత్ లింభాజీ మహారాజ్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్తీక మాసం శివుడికి ప్రీతికరమైన మాసమని పేర్కొన్నారు. ఆ శివుడి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ప్రతి ఒక్కరిపై ఉంటాయని తెలిపారు. సత్ప్రవర్తన భక్తి భావం ఆధ్యాత్మికత మనిషి మనుగడకు మంచి మార్గాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు త్వ రితగతిన పరిష్కరించాలి

ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు



ఉట్నూర్, నవంబర్ 16, (ప్రజా జ్యోతి) ప్రతి సోమవారం నిర్వహిం చే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు అధికారులను ఆదే శించారు. సోమవారం ఐటీడీ ఏ కార్యాలయంలో నిర్వ హించిన ప్రజావాణి కార్య క్ర మంలో వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల విన తులను ఆయన స్వీకరించి, సంబంధిత శాఖల అధికా రులకు పరిశీలించి తగిన చ ర్యలు తీసుకోవాలని సూ చించారు.సిరికొండ మండ లం లచ్చింపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ కుంరం దీ పక్ తమ గ్రామ చెరువు మ రమ్మతుల కోసం దరఖాస్తు చేశారు. కాసిపేట్ మండలం మాలకెపల్లి గ్రామానికి చెంది న భారతి తనకి ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించాలని, గుడి హత్నూర్ మండలం తోషం గ్రామానికి చెందిన పీవీటిజీ గ్రామస్థులు తమకి కోళ్లు ఫా రం ను మంజూరు కల్పించా లని, ఖానాపూర్ మండలం కొలం గూడ గ్రామానికి చెం దిన గ్రామస్తులు తమకి ఇం దిరమ్మ ఇల్లు మంజూరు కొ రకు దరఖాస్తు అందజేసా రు.అదేవిధంగా వివిధ ప్రాం తాల నుంచి వచ్చిన ప్రజలు పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపా ధి పథకాల లబ్ధి, వ్యవసా య, రెవెన్యూ శాఖలకు సం బంధించిన సమస్యల పరి ష్కారం తదితర అంశాలపై తమ వినతిపత్రాలను సమర్పించారు.ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖ అధికారు లు బాధ్యతాయుతంగా పరి శీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ప్రాజెక్టు అధికారి మంద మకరందు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ కు చెందిన వివిధ శాఖల అధి కారులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి ఉత్సవాలకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు ఆహ్వానం




మంచిర్యాల, 16,నవంబర్ (ప్రజాజ్యోతి):దండేపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గూడెం గుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న కార్తీక పౌర్ణమి ఉత్సవాలకు హాజరుకావాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును ఆలయ అధికారులు ఆహ్వానించారు.ఈ మేరకు దేవాలయ ఈఓ శ్రీనివాస్, ఆలయ అధికారులు, వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ, ప్రత్యేక పూజా కార్యక్రమాల వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. ఉత్సవాలకు విచ్చేసి శ్రీ సత్యనారాయణ స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

బహిరంగ మార్కెట్ ధరలకు కళ్లెం.. ప్రజలకు నాణ్యమైన బియ్యం!

సోఫినగర్ రైస్ మిల్లు వద్ద ప్రత్యేక బియ్యం విక్రయ కౌంటర్ ప్రారంభించిన అదనపు కలెక్టర్

ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే బియ్యాన్ని విక్రయించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవ రావు



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,న వంబర్ 16 ,(ప్రజాజ్యోతి) ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన బియ్యం అందుబాటులోకి తెచ్చే ఉద్దేశంతో సోఫినగర్ రైస్ మిల్లు వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక బియ్యం అమ్మకపు కౌంటర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవ రావు సోమవారం సాయంత్రం అధికారికం గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, పౌర సరఫరాల శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను పక్కాగా అమలు చేయాలని అధికారులను, నిర్వాహకులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా ప్రతి బస్తా 26 కిలోల ప్యాక్ రూపంలో విక్రయాలు జరపాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా బహిరంగ మార్కెట్లో ధరల నియంత్రణకు ప్రభుత్వం నిర్దేశించిన రిటైల్ ధరలకే బియ్యాన్ని విక్రయించాలని సూచించా రు. అందుబాటులో ఉన్న రకాలను బట్టి కేజీకి బిపిటి / కెఎన్ఎం 66 రూపాయలు, ఆర్ఎన్ఆర్ / తెలంగాణ సోనా 74 రూపా యలు, హెచ్ఎమ్‌టి / జెఎస్ఆర్ 79 రూపాయల చొప్పున విక్ర యాలు చేపట్టాలని తెలిపారు. ధరల పట్టికను ప్రదర్శించాలని స్పష్టం చేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధి కారి రాజేందర్, ఇతర అధికారులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం.. చిన్నారులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ.

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమం.



మందమర్రి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి): మన మధ్య లేకపోయి నా తమ జ్ఞాపకాలు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలనే ఉద్దేశంతో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఓ సేవా కార్యక్రమం చేపట్టింది. దివంగత కంకణాల నవీన్ జ్ఞాపకార్థం మందమర్రి ప్రాంతంలోని చిన్నారులకు స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీముద్దీన్ మాట్లాడుతూ.. నవీన్ మన మధ్య లేకపోయినా ఆయన జ్ఞాపకార్థం సమాజానికి ఉపయోగపడే కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. చిన్నారులు ప్లాస్టిక్ ప్లేట్లకు బదులుగా స్టీల్ ప్లేట్లు వాడేలా ప్రోత్సహించడంతో పాటు, ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

నేషనల్ వాటర్ అవార్డ్స్‌లో భాగంగా జిల్లాలో నీటి సంరక్షణ పనుల పరిశీలన

చిట్యాల, ముఖ్గి, దిలావర్‌పూర్, మాడేగం, పొన్కల్ గ్రామాల్లో పర్యటించిన సెంట్రల్ వాటర్ కమిషన్ సభ్యులు డి. గణేష్





నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవం బర్ 16,(ప్రజాజ్యోతి) నేషనల్ వాటర్ అవార్డ్స్‌లో భాగంగా నిర్మల్ జిల్లాలో చేపట్టిన నీటి సంరక్షణ, జలవనరుల అభివృద్ధి పనులను పరిశీలించేందుకు సెంట్రల్ వాటర్ కమిషన్ సభ్యులు డి. గణేష్ సోమవారం జిల్లాలోని పలు గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా చిట్యాల, ముఖ్గి, దిలావర్‌పూర్, మాడేగం, పొన్కల్ గ్రామాలను సందర్శించి గ్రామాల్లో చేపట్టిన నీటి సంరక్షణ పనులు, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపునకు చేపట్టిన చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, వర్షపు నీటిని ఒడిసి పట్టడం, భూగర్భ జలమట్టాలను పెంపొందించడం వంటి అంశా ల్లో చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించారు. నీటి వృథాను అరికట్టి, అందుబాటులో ఉన్న జలవనరులను భవిష్యత్ అవస రాలకు ఉపయోగపడేలా సంరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ను ఈ సందర్భంగా వివరించారు. జిల్లాలో నీటి సంరక్షణ కోసం చేపడుతున్న కార్యక్రమాలు, గ్రామస్థాయిలో అమలు చేస్తున్న పనుల వివరాలను సంబంధిత అధికారులు కమిషన్ సభ్యులకు వివరించారు.ఈ పర్యటనలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి, ఎంపీడీఓలు, ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధితుల పక్షాన పోలీసు వ్యవస్థ ఉండాలి

బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించి పోలీసులపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలి

పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా 26 ప్రజా ఫిర్యాదుల స్వీ కరణ

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 16,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో సో మవారం నిర్వహించిన గ్రీవె న్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ జిల్లా నలుమూలలనుండి వచ్చిన ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొ త్తం 26 మంది ఫిర్యాదుదా రులు తమ సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకురాగా, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మా ట్లాడి, బాధితుల సమస్యల పై సత్వరమే దర్యాప్తు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుని త్వరితగతిన పరి ష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ బాధితుల పక్షాన నిలబడుతుందని, ప్రజలకు న్యాయం అందించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని అన్నారు. ప్రతి ఫి ర్యాదును పారదర్శకంగా వి చారించి బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్య తిరేక చర్యలు లేదా నేరాల కు సంబంధిం చిన సమాచారం ఉన్నా 8712659973 నంబర్‌కు వాట్సాప్ ద్వారా తెలియజేయవచ్చని,సమాచారం అందించిన వారి వివ రాలు పూర్తిగా గోప్యంగాఉం చబడతాయని జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండ రాజు, సిబ్బంది లిఖిత, సునీ ల్, వామన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి ఇందిరమ్మ భీమా సౌకర్యం



సోనాల, నవంబర్ 16 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఇందిరమ్మ భీమా' పథకం ద్వారా ప్రతి ఇంటికి ధీమా లభించనుంది. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడంలో భాగంగా, ఇందిరమ్మ భీమా సౌకర్యాన్ని గ్రామస్థాయిలో ప్రతి ఇంటికి చేరవేయడానికి అధికారులు మరియు ప్రజాప్రతినిధులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఈ పథకం ద్వారా ప్రమాదవశాత్తు కుటుంబ పెద్ద లేదా ఏకైక ఆధారమైన వ్యక్తి మరణించినా, లేదా తీవ్రమైన అంగవైకల్యం బారిన పడినా బాధిత కుటుంబం రోడ్డున పడకుండా ప్రభుత్వపరం గా ఆర్థిక భరోసా లభిస్తుంది. గతంలో ఉన్న వివిధ ప్రమాద బీమా పథకాలను మరింత సరళతరం చేస్తూ, పేదలందరికీ సులభంగా వర్తించే విధంగా ఈ నూతన భీమా విధానాన్ని రూపొందించారని మండల ఎమ్మార్వో మల్లేష్, ఎంపీడీవో రత్నాకర్ రావు తెలిపారు.

నషా ముక్త్ భారత్ కు యువత కంకణ బద్ధులు కావాలి



సైక్లింగ్ క్యాంపెయిన్ విజయ లక్ష్మి



ఇచ్చోడ, నవంబర్ 16, (ప్రజా జ్యోతి) నషాముక్త్ భారత్ సాదన కు యువత నడుం బిగించా లని సైక్లింగ్ క్యాంపెయిన్ విజయలక్ష్మి పిలుపునిచ్చా రు.ఆంధ్రప్రదేశ్ లోని భీమవరం నుండి న్యూఢిల్లీ వరకు సైకిల్ పై 3000 కిలోమీటర్ల నషాముక్తుభారత్ సైక్లింగ్ క్యాంపెయిన్ చేపట్టిన ఇందుకూరి విజయ లక్ష్మి సో మవారం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఇచ్చోడ లో ని జిల్లా పరిషత్ ఉన్నత పా ఠశాలలో విద్యార్థి ని, విద్యా ర్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. డ్రగ్స్ వల్ల ఎ న్నో కుటుంబాలు విచ్ఛిన్న మవుతున్నాయని, దేశంలో కొనసాగుతున్న నార్కోటిక్స్ వారు ను ప్రతి ఒక్కరూ ఎదిరించాలని,నషాముక్త భారత్ ఒక గొప్ప యజ్ఞమని అందరూ దీన్ని ఆచరించాలని, ప్రతిజ్ఞ చేయాలని అన్నారు. తనకు 62 ఏళ్ల వయసు ఉ న్న కూడా అక్టోబర్ 22 నుండి డిసెంబర్ 10 వరకు ఈ 3000 కిలోమీటర్ల యాత్ర చే పట్టినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం, సామాజిక కార్యకర్త , మాజీ ఎంపీటీసీ సబ్యుడు నిమ్మల శివకుమా ర్ రెడ్డి శాలువాతో సన్మానిం చినారు.

ముంపు గ్రామ సమస్యలు పరిష్కరించాలి

ఎంపిడిఓ కు వినతి పత్రం అందజేసిన లఖంపూర్ గ్రామస్తులు



సిరికొండ, నవంబర్ 16, (ప్రజా జ్యోతి) గతంలో చిక్ మాన్ ప్రాజెక్ట్ లో ముంపు కు గురైన తమ గ్రామ సమస్యలు పరిష్కరిం చాలని లఖంపూర్ గ్రామస్తు లు కోరారు. సోమవారం సిరికొండ లో ఎంపీడీఓని కలసిన లఖంపూర్ (దశ్రు పటేల్ గూడ) గ్రామస్తులు ముంపు గ్రామమైన తమకు ఇందిరమ్మ ఇండ్లు, కరెంట్ సదుపాయం, కల్పించాలని, వినతి పత్రం సమర్పించా రు. ఈ కార్యక్రమం లో సిరి కొండ మండల అధ్యక్షులు కంచం లక్ష్మన్, డీసీసీ ఉపా ధ్యక్షులు, మాధవ్ పటేల్, డీసీసీ సెక్రటరీ షేక్ ఇమామ్, సోన్ పల్లి సర్పంచ్ లక్ష్మీకాం త్, మార్కెట్ కమిటీ డైరక్టర్ జగన్,కొట్నాక తిరుపతి, విష్ణు,మహిళలు, తదితరు లు ఉన్నారు.

పేద ప్రజలకు ఆసరాగా చే యూత పెన్షన్ లు

1008 మంది లబ్ధిదారులకు పెన్షన్ ప్రొసీడింగ్స్ అందజేసి న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





ఇచ్చోడ, నవంబర్ 16, (ప్రజా జ్యోతి) పేద, నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, వారి జీవితాల్లో ఆసరాగా నిలవడమే సంక్షేమ పథకాల ముఖ్య ఉద్దేశమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని స్థానిక షార్ప్ గార్డెన్‌లో నిర్వ హించిన నూతన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొ న్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా దవ్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 1008 మంది లబ్ధిదారులకు చేయూత పెన్షన్ ప్రొసీడింగ్స్ ను అందజేశారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమం, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర అర్హులైన వారికి ఆర్థిక చేయూత అందించడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. పె న్షన్ సొమ్ము లబ్ధిదారుల రోజువారీ అవసరాలకు ఎంతో ఉపయోగపడుతూ, వారికి ఆర్థికంగా అండగా నిలుస్తుం దని తెలిపారు.ప్రజా సంక్షే మమే లక్ష్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షే మ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మె ల్యే హామీ ఇచ్చారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారిసమస్యల పరిష్కారానికి కృషి చేస్తా నని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, పార్టీ నా యకులు, కార్యకర్తలు, పెన్షన్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

అత్యాశకు పోతే సైబర్ మోసాలకు గురయ్యే ప్రమాదం సోషల్ మీడియాను జాగ్రత్త గా వినియోగించాలి

సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలి 300 మంది విద్యార్థులతో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

విద్యార్థులతో సైబర్ నేరాల పై అవగాహన పోస్టర్ ఆవిష్కరణ విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ డ్రైవిం గ్ లైసెన్స్ కలిగి ఉండాలి

భవిష్యత్తుపై స్పష్టమైనల క్ష్యాలతో ముందుకు సాగాలి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్







ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 16,(ప్రజా జ్యోతి)విద్యార్థులు అన్ని రకాల సైబర్ నేరాల పట్ల అవగాహా న కలిగి అప్రమత్తంగా ఉం డాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచిం చారు. సోమవారం ఉట్నూ ర్ మండల కేంద్రంలోని కేబి కాంప్లెక్స్‌లో గల ఐటీఐ కళా శాలలో 300 మంది విద్యా ర్థులతో సైబర్ నేరాలపై అవ గాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ విద్యార్థులకు సై బర్ నేరాల పట్ల అప్రమత్త త, సోషల్ మీడియా విని యోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి సైబర్ నేరాలపై అవగాహన కల్పిం చే పోస్టర్‌ను ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత కాలం లో సైబర్ నేరాలు పెరుగు తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వాటి పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించా రు. ముఖ్యంగా సోషల్ మీ డియాను జాగ్రత్తగా విని యోగించాలని, గుర్తుతెలి యని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్టులు, మెసేజ్‌లు, లింకులు, ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తం గా ఉండాలని తెలిపారు. అత్యాశకు గురై తక్కువ సమ యంలో ఎక్కువ డబ్బు సం పాదించవచ్చని, అధిక లా భాలు వస్తాయని చెప్పే ఆఫ ర్లను నమ్మి సైబర్ మోసా ల కు గురికావద్దని సూచించా రు. సైబర్ నేరగాళ్లు వివిధ ప్రాంతాల నుంచి, కొన్ని సం దర్భాల్లో విదేశాల నుంచి కూడా నేరాలకు పాల్పడు తున్నారని, వారి పట్ల అప్ర మత్తతతో పాటు అవగాహా న కలిగి ఉండటం ద్వారా సై బర్ మోసాలను అడ్డుకో వ చ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కేవైసీ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఫేక్ బాబా పేరుతో ఆధ్యా త్మిక మోసాలు, సోషల్ మీ డియా ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, మ్యాట్రిమోనీ ఫ్రాడ్, నకిలీ లింకులు, మెసేజ్‌ల ద్వారా జరిగే మోసాలు, ఓ టీపీ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, మ్యూల్ అకౌంట్స్ వంటి సై బర్ నేరాల పట్ల ప్రతి ఒక్క రూ అప్రమత్తంగా ఉండాల ని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైన వెం టనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లై న్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచిం చారు.విద్యార్థులు రోడ్డు భ ద్రతా నియమాలను తప్పని సరిగా పాటించాలని, వాహ నాలు నడిపే సమయంలో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉం డాలని, హెల్మెట్ ధరించి ప్ర మాదాల నివారణకు బాధ్య తగా వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు తమ భవిష్యత్తుపై స్పష్టమైన నిర్దేశాలతో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, వాటి సాధన కు క్రమశిక్షణతో కృషి చేస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వా ములు కావాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో ఉ ట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సా యి కొట్టే ఐపిఎస్, సీఐ ఎం. ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. శ్రీనివాస్, డి 4 సి ఏ ఎ స్ ఐ సురేందర్, పోలీసు సి బ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరు లు పాల్గొన్నారు.

పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా పెన్షన్లు





ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

గుడిహత్నూర్, నవంబర్ 16,(ప్రజా జ్యోతి) మార్కెట్‌లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెన్ష న్ లు ఇవ్వాలని,ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి పెన్షన్ లబ్ధి దారునికి నెలకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్ అందించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో నిర్వహించిన ఆసరా పెన్షన్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో పేద, మధ్యతరగతి ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా వృద్ధులు, వి తంతువులు, ఒంటరి మహి ళలు, దివ్యాంగులకు పెన్షన్ ఎంతో కీలకమైన ఆర్థిక ఆ ధారమని పేర్కొన్నారు.ఎన్ని కల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి పెన్షన్ లబ్ధిదారునికి రూ.4 ,000, దివ్యాంగులకు రూ.6, 000 చొప్పున పెన్షన్ పెంచి అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పె న్షన్ లబ్ధిదారులకు న్యా యం చేయాలని డిమాండ్ చేశారు.

మామిడిగూడ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 16,(ప్రజా జ్యోతి) అదిలాబాద్ రూరల్ మండ లంలోని మామిడి గూడా గ్రా మాన్ని అన్ని రంగాల్లో అభి వృద్ధి చేస్తామని ఆదిలాబా ద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు.సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలలో మార్కెట్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం చేయూత పథకం ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అం దజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మామిడిగూడ గ్రా మంతో తనకు ఎన్నో ఏళ్లు గా ప్రత్యేక అనుబంధం ఉందని, తన సొంత ఊరులాగే ఈ గ్రామ ప్రజలు తనకు ఎల్లప్పుడూ అండగా నిలిచార ని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 60 శాతం నిధులు, రాష్ట్ర ప్ర భుత్వ 40 శాతం నిధుల స మన్వయంతో గ్రామాలలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ట్లు వివరించారు. గ్రామ పెద్ద



లు, నాయకులు కోరిన మేర కు గ్రామానికి అవసరమైన మరికొన్ని సీసీ రోడ్లు, డంపింగ్ యార్డుకు వెళ్లే సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. అలాగే రెండు కొత్త బోర్‌వెల్స్ వేయించేందుకు ప్రభుత్వ అనుమతులు, సర్వే ప్రక్రియను త్వరలోనే పరిశీలించి చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు.

మొక్క జొన్నలు కొనుగోలు చేసి రైతులకు డబ్బులు చెల్లించకుండా మోసం చేసిన వ్యక్తిపై కేసు, అరెస్ట్

వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేసి రైతులకు బకాయిలు ఎగ్గొట్టిన నిందితుడు

ఐదుగురు రైతులకు సుమారు రూ.7.70 లక్షల మేర మోసం చేసినట్లు ఫిర్యాదు

బకాయిలు చెల్లించకుండా ఐదు నెలలుగా కాలయాపన ఇచ్చోడ ఎస్హెచ్ఓ వి. ప్రవీణ్ కుమార్

ఇచ్చోడ, నవంబర్ 16, (ప్రజా జ్యోతి) ఇచ్చోడ మండలం ఆడే గాం– (కె)గ్రామానికి చెందిన రైతులను మొక్క జొన్నలు కొనుగోలు చేసి డబ్బులు చెల్లించకుండా మోసం చేసిన వ్యక్తిపై ఇచ్చోడ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఇచ్చోడ ఎస్ ఎచ్ ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. నిందితుడు ఎం.డి. ముజాహిద్ రైతుల వద్ద మొక్క జొన్నలు కొనుగోలు చేసి కొంత నగదు చెల్లించి, మిగిలిన బకాయిలను చె ల్లించకుండా ఐదు నెలలుగా కాలయాపన చేస్తున్నట్లు ఫి ర్యాదు అందింది. బాధిత రై తు అరుగుల సాయికృష్ణ తనకు రావాల్సిన రూ.68,5 62 చెల్లించకుండా మోసం చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా మ రికొందరు రైతులైన తుమ్ము ల సుధాకర్ రెడ్డి రూ.1,40,0 00, తొర్తి నరేష్ రూ.80,0 00, బొబ్బెల్లి శాంతికుమార్ రూ.1,50,000, శ్రీపల్లి శ్రీని వాస్ రూ.2,00,000, కల్లెం రవీందర్ రెడ్డి రూ.2,00,00 0 మేర మోసపోయినట్లు ఫి ర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనపై ఇచ్చోడ పోలీస్ స్టే షన్‌లో క్రైమ్ నంబర్ 453 /2026, సెక్షన్ 318(4) బీ ఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు, ఈరోజు



నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తు న్నట్లు ఇచ్చోడ ఎస్హెచ్ఓ వి. ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఎం.డి. ముజాహిద్ (33), ఎం.డి. అక్తర్ అహ్మద్, మాధాపూర్ గ్రామం, ఇచ్చో ద మండలం, ప్రస్తుతం ఇస్లాంపుర కాలనీ, ఇచ్చోడ అని వివరించారు.

ఇసుక లారీ బీభత్సం

రెండు బైక్‌లను ఢీకొట్టి చెట్టుకు ఢీ.. ఇద్దరికి గాయాలు

జన్నారం,నవంబర్16(ప్రజాజ్యోతి) జన్నారం వైపు నుంచి లక్షెట్టిపేట వైపు ఇసుక లోడుతో వెళ్తున్న లారీ సింగరాయి పేట వద్ద రైస్ మిల్లు సమీపంలో సోమవారం సాయంత్రం సుమారు 6 గంటల ప్రాంతంలో ప్రమాదానికి గురైంది.ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం జన్నారం వైపు నుండి లక్షెటిపేట 02 ఖదీ 9979 నంబర్ గల లారీ డ్రైవర్ పసుపుల రమేష్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ ముందు వెళ్తున్న ఆూూ 15-ూూ 7647 నంబర్ గల బైక్ ను ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న దండేపల్లి మండలం రాజుగూడా గ్రామ పంచాయతీ తట్ర పోషగూడాకు చెందిన కొత్త నడిపి పోచం (45), గడ్డం చిన్న భీమయ్య (34) బైక్ తో సహా రోడ్డుపై పడిపోయారు.అనంతరం లారీ ముందుకు వెళ్లి రోడ్డు పక్కన ఆగి



ఉన్న మరో బైక్ ను ఢీకొట్టి కొంత దూరం ఈడ్చుకెళ్లి, రోడ్డు పక్కన చెట్టును ఢీకొట్టి ఆగిపోయింది.ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న ఇద్దరికి గాయాలు కావడంతో పోలీసులు 108 అంబులెన్స్ ద్వారా లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ రమేష్ స్టీరింగ్ లో ఇరుక్కపోవడంతో ఆయనను బయటికి తీసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు.

ప్రభుత్వ సంక్షేమ ఫథకం ఆశించడం సహజం

ఎమ్మెల్యే పాయల శంకర్



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 16,(ప్రజా జ్యోతి) ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం అందించినా ప్రజలందరూ ఆశించడం సహజమని, అయితే సమాజంలోఅత్యం త ఇబ్బందులు ఎదుర్కొం టున్న వారిని గుర్తించి వారికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇ వ్వాలని ఆదిలాబాద్ ఎమ్మె ల్యే పాయల్ శంకర్ పేర్కొ న్నారు. సోమవారం బేల మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో చేయూ త పథకం ప్రెసిడెంట్ కాపీలను మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, తోపాటు ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి లబ్ధిదారుల కు అంద జేశారు.చేయూత పింఛన్లు మరియు పథకాల ప్రొసీడిం గ్స్ అందుకున్న లబ్ధిదారు లందరికీ ఎమ్మెల్యే పేరుపేరు నా శు భాకాంక్షలు తెలిపారు. సమాజంలో అత్యంత వెనుకబడిన, కష్టాలు ఎదుర్కొంటున్న వర్గాలను గుర్తించి ప్రభుత్వాలు సంక్షేమ పథ కాలను అందించాలని పేర్కొ న్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలి

--కేజీబీవీలో 'నషా ముక్త్ భారత్' అవగాహన సదస్సు

--విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు అలవర్చుకోవాలి: ఎస్సై ఇమ్రాన్



నేరడిగొండ నవంబర్ 16 (ప్రజాజ్యోతి)+మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా భీమవరం నుంచి ఢిల్లీ వరకు చేపట్టిన 'నషా ముక్త్ భారత్' అవగాహన యాత్రలో భాగంగా సోమవారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై ఇమ్రాన్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థినులకు వివరించారు. మాదకద్రవ్యాల బారిన పడితే ఆరోగ్యంతో పాటు విలువైన భవిష్యత్తు కూడా నాశనమవుతుందని హెచ్చరించారు. విద్యార్థి దశ నుంచే చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, క్రమశిక్షణతో కూడిన మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు.అనంతరం ఇందు కూరి విజయలక్ష్మి మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల నిర్మూలన అనేది కేవలం ప్రభుత్వాలదే కాకుండా ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. యువత మత్తుకు బానిసలు కాకుండా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇక్కడ తెలుసుకున్న విషయాలను తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు కూడా వివరించి వారిలో చైతన్యం తీసుకురావాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి రజిత, ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ల్యాండ్ సీడింగ్ కాలేదంటూ.. పీఎం కిసాన్ నిధులు బంద్!

-- ప్రజావాణిలో ఎంపీడీఓకు వినతిపత్రం అందజేసిన బాధితుడు



నేరడిగొండ నవంబర్ 16 (ప్రజాజ్యోతి): సాంకేతిక కారణాలు, అధికారుల నిర్లక్ష్యం వెరసి ఓ గిరిజన రైతుకు నాలుగేళ్లుగా ఆర్థిక సాయం అందకుండా పోయింది. 'ల్యాండ్ సీడింగ్' పూర్తికాలేదనే కారణంతో పీఎం కిసాన్ నిధులు నిలిచిపోవడంతో సదరు రైతు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని బోరిగామ గ్రామానికి చెందిన రాథోడ్ సందీప్ తండ్రి నామ్‌దేవ్‌కు మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. 2021--22 ఆర్థిక సంవత్సరంలో ఆయన ఖాతాలో పీఎం కిసాన్ నగదు సక్రమంగానే జమ అయింది. అయితే, ఆ తర్వాత ల్యాండ్ సీడింగ్ కాలేదనే సాకుతో కేంద్రం నుంచి రావాల్సిన పెట్టుబడి సాయం నిలిచిపోయింది.దీంతో తన సమస్యను పరిష్కరించాలని కోరుతూ బాధిత రైతు గత నాలుగేళ్లుగా మండల వ్యవసాయ శాఖ అధికారులతో పాటు ఆదిలాబాద్ కలెక్టరేట్, ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగారు. అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నా సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మారింది. విసిగిపోయిన సదరు రైతు సోమవారం నేరడిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో ఎంపీడీఓ గంగాసాగర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. తన భూమి వివరాలను ఆన్‌లైన్‌లో సరిచేసి, ల్యాండ్ సీడింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని, నాలుగేళ్లుగా నిలిచిపోయిన పీఎం కిసాన్ సాయం తిరిగి అందేలా చొరవ చూపాలని ఆయన అధికారులను వేడుకున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని సందీప్ కోరారు.

అర్హుల చేతికి చేయూత పింఛన్లు!

-- సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి చేతుల మీదుగా పింఛన్ పత్రాల పంపిణీ



నేరడిగొండ నవంబర్ 16(ప్రజాజ్యోతి):గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న స్వయంగా పింఛన్ పత్రాలను అందజేశారు.ఈ సంక్షేమ పథకం ద్వారా వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థికంగా భరోసా లభిస్తుందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా, అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి చేర్చడమే మా ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఆమె ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ దత్త హరి, కారోబార్ రాజు స్థానిక ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

వయస్సు చిన్నదైనా ప్రతిభలో ప్రపంచ రికార్డులేసొంతం

కూచిపూడి నృత్యంలో 19 ప్రపంచ రికార్డులు

ఫ్యాషన్ రంగంలోనూ పలు టైటిళ్లు సాధించిన పదేళ్ల చి న్నారి కొంకటి ఇతిక్ష



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 16,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్‌కు చెందిన పదే ళ్ల చిన్నారి కొంకటి ఇతిక్ష త న అసాధారణ ప్రతిభతో నృత్య, ఫ్యాషన్ రంగాల్లో విశే ష గుర్తింపు పొందుతోంది. చిన్న వయస్సులోనే అద్భుత ప్రతిభను కనబరుస్తూ పలు ప్రపంచ రికార్డులు, ప్రతి ష్ఠాత్మక పురస్కారాలను అందుకుంటూ జిల్లాకు గర్వ కారణంగా నిలుస్తోంది. ప్ర స్తుతం ఐదో తరగతి చదు వుతున్న ఇతిక్ష కూచిపూడి నృత్యంలో ఏకంగా 19 ప్ర పంచ రికార్డులు సాధించిం ది. అంతేకాకుండా 'నారి పురస్కార్', 'నాట్య మయూ రి' వంటి పలు పురస్కారాల ను అందుకుంది. నృత్యరం గంతో పాటు ఫ్యాషన్ రంగం లోనూ తనదైన ముద్ర వే స్తూ 'సబ్ జూనియర్ మిస్ తెలంగాణ', 'లిటిల్ మిస్ ఇంటెలిజెంట్ సౌత్ ఇండి యా--2025' వంటి ప్రతి ష్ఠాత్మక టైటిళ్లను కైవసం చేసుకుంది.చిన్న వయస్సు లోనే రెండు విభిన్న రంగాల్లో అసాధారణ ప్రతిభను చాటుతున్న ఇతిక్షను జిల్లా కలెక్టర్ రాజర్షిషా ప్రత్యేకంగా అభినందించారు. సోమ వారం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలో చిన్నారిని సత్కరించి, ఆమె సాధించిన విజయాలను ప్రశంసించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురా వాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చిన్నారి తల్లి దండ్రులు సృజన, శ్రావణ్ కు మార్ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబాన్ని ఇందిర మ్మ కుటుంబ బీమా పథకం లో నమోదు చేయాలి

బోరజ్ తహసిల్దార్ రాథోడ్ బాబు సింగ్

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం పై అవగాహనా సద స్సు





బోరజ్, నవంబర్ 16,(ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తెలంగాణ రాష్ట్రంలో ని ప్రతి కుటుంబానికి ఈనెల 19న ముఖ్యమంత్రి ప్రారం భించనున్న ఇందిరమ్మ కు టుంబ బీమా పథకంగ్రామం లోని ప్రతి కుటుంబానికి భీ మా ప్రయోజనం లబ్ధి చేకూ ర్చేలా ప్రతి ఒక కుటుంబం నుంచి అర్హులైన ఒక్కరిని ఇందిరమ్మ కుటుంబ బీమా యోజన పథకం లో నమో దు చేయాలని బోరజ్ తహ సిల్దార్ రాథోడ్ బాబు సింగ్ ఎంపీడీవో నారాయణ, ఎం పీఓ రమేష్, ఏపీఎం మాధ వ్ కోరారు. సోమవారం మ ధ్యాహ్నం బోరజ్ మండలం లోని సిరసన్న గ్రామ రైతు వే దికలో ఇందిరమ్మ కుటుం బం భీమా పథకం అమలు పై మండలంలోని సర్పంచు లకు,పంచాయతీ కార్యద ర్శులకు, ఐకెపి సీసీలకు, వి వోఏలకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, మెట్లకు, జిపి కారో బార్లు కు, ఇందిరమ్మ కుటుంబ భీ మా యోజన పథకం అమ లుపై అవగాహన కల్పించా రు. ఈ సందర్భంగా తహసి ల్దార్ బాబు సింగ్ మాట్లాడు తూ ఇందిరమ్మ బీమా పథ కం అమలు కావాలంటే స్థా నికంగా ఉన్న సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు వార్డ్ మెంబర్లు గ్రామపంచా యతీ పరిధిలో పనిచేసే అ ధికారులు ఒకరితో ఒకరు సమన్వయం చేస్తూ గ్రామం లోని ప్రతి కుటుంబాన్ని వ యస్సు 18 నుంచి 59 సంవ త్సరాలు లోపు నవంబర్ 19 -1967కు నవంబర్ 18 2008 మధ్య వయసు పరి గణములో తీసుకొని కు టుంబంలో అర్హులైన వ్యక్తిని ఇందిరమ్మ కుటుంబ భీమా యోజన పథకంలో నమోదు అయ్యేవిధంగా కృషి చేయా లని అన్నారు. ముందు జాగ్ర త్తగా గ్రామంలో ఈ పథకంపై విస్తృతంగా ప్రచారం చేయా లని పంచాయతీ కార్యదర్శు లను సర్పంచ్ లను కోరారు. ప్రొఫార్మర్ లో నింపే సమ యంలో ఒకటికి రెండుసార్లు ఆధార్ కార్డు ప్రకారమే ఇ న్సూరెన్స్ లో నమోదు చే స్తున్న కుటుంబ యజమాని పేర్లు ఎటువంటి తప్పులు జరగకుండా ఒకటింటికి రెండు సార్లు చూసి ఫామ్ నింపాలని అన్నారు. డాటా ఎంట్రీ చేసేటప్పుడు కూడా ఆపరేటర్లు ఎటువంటి త ప్పులు జరగకుండా డాటా ఎంట్రీ చేసినప్పుడే. ప్రమాద వశాత్తు సహజ మరణం పొందితే సంబదితనామినికి భీమ డబ్బులు సకాలంలో అందుతాయని అన్నారు. ఇలా తప్పులు సమాచారం ఎంట్రీ చేస్తే రాస్తే లబ్ధిదారు లకు భీమా సకాలంలో అం దడం కష్టమవుతుందని అ న్నారు. ప్రతి ఒక్కరు ఇష్టప డి కష్టపడి ఇందిరమ్మ కు టుంబ జీవిత బీమా పథకా న్ని విజయవంతం చేయాల ని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఐకేపీ సెర్ప్ ఏ పీఎం మాధవ్, బివిజి రాంజీ ఏపీవో వినోద్, సర్పంచులు, కార్యదర్శులు, ఐకెపి సీసీ లు, వివోఏలు, ఫీల్డ్ అసిస్టెం ట్లు, మెట్లు, గ్రామపంచాయ తీ కారోబార్లు తదితరులు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్ వివాదం.. డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిసిన బీజేపీ నేతలు

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌ను బీజేపీ నేతలు సోమవారం కలిశారు. డీజీపీని కలిసి భారత్ సమ్మిట్‌లో దేశానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడారు. భారత్ సమ్మిట్‌లో విదేశీయులు భారత రాజకీయాలపై చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్వహించింది భారత్ సమ్మిట్ కాదని.. యాంటీ భారత్ సమ్మిట్ సంచలన ఆరోపణలు చేశారు. ఈనీతీవతిణనివతీబ ంఇబి కింద ఈ కేసులు నమోదు చేయాలని డీజీపీని కోరారు.

న్యాయపోరాటం చేస్తాం..: సమ్మతి భారత్ ఫౌండేషన్, ప్రోగ్రెసివ్ ఇంటర్నేషనల్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సు నిర్వహణలో తెలంగాణ ప్రభుత్వ పాత్రపై కూడా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి రాహుల్ గాంధీ ప్రధాన ప్రేరకుడని అన్నారు. విదేశీయుల పర్యటన ఉద్దేశంపై అనుమానాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. భారత్ వ్యతిరేక కార్యకలాపాల సమాచారం చివరి నిమిషంలో కేంద్ర ప్రభుత్వానికి తెలిసిందని అన్నారు. ఈ క్రమంలోనే 115 మందికి విమాన ప్రయాణాలను రద్దు చేశారని తెలిపారు. వారిపై చర్యలు తీసుకోకపోతే న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

భారతదేశంపై అనుచిత వ్యాఖ్యలు చేశారు..: భారతదేశం గడ్డమీద మనల్ని ప్రపంచం ముందు అవమానించడానికి ప్రయత్నించారని.. ఇది చాలా అభ్యంతకరమని బీజేపీ నేతలు ధ్వజమెత్తారు. సెక్షన్ 22 కింద వారిపై కేసు పెట్టాలని డీజీపీని కోరారు. సమృద్ధి ఫారెన్ ఫౌండేషన్‌పై కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. నేరం చేయడానికి విదేశీ నేతలను ప్రోత్సహించారని, అలాంటి ఆర్గనైజర్స్‌పై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయ సలహాలు తీసుకొని వారిపై చర్యలు తీసుకుంటామని డీజీపీ చెప్పారని అన్నారు. ఇటలీలో ప్రతిపక్ష పార్టీలో ఉన్న నాలుగు పార్టీల వ్యక్తులు భారతదేశంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ధ్వజమెత్తారు. డీజీపీ నిర్ణయం తర్వాత బీజేపీ తదుపరి ప్రణాళికలు ప్రకటిస్తామని స్పష్టం చేశారు. సదస్సు పేరుతో దేశంలోకి విదేశీ నేతలను తీసుకువచ్చి ఇలా ఎందుకు మాట్లాడించారని బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈనెల 20న అభిషేక కార్యక్రమం

నిర్వహించనున్న బిషప్ డాక్టర్ రెవరెండ్ కే సేనం రాజ్

28మంది సంపూర్ణ గురువులు

4 గురు సహాయక గురువులు

పాలేరు : ఈనెల 20న అభిషేక కార్యక్రమాలు నిర్వహించినట్లు బిషప్ డాక్టర్ రెవరెండ్ కే సేనం రాజ్ తెలిపారు. బెంగళూరు, బిషప్స్ కాలేజీలో, హైదరాబాద్ కళాశాలలో, డోర్నకల్ బోధకుల కళాశాలలో, థియాలాజికల్ విద్యను అభ్యసించిన క్రైస్తవ మత గురువులకు ఆర్డినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బిషప్ రెవరెండ్ డాక్టర్ కె సైన్యం రాజ్ వివరించారు. ఇప్పటికే పలు సంఘాల్లో విధులు నిర్వహిస్తున్న గురువులకు 32 మందికి గాను 28 మంది సంపూర్ణ గురువులు గా, 4 గురు సహాయక గురువుగా అభిషేకం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సుమారుగా 4000 మంది హాజరుకానున్నట్లు తెలంగాణ, చత్తీస్‌గడ్, ఒరిస్సా, కొంత భాగం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి అధిక విశ్వాసులు పాల్గొననున్నట్లు బిషప్ రెవరెండ్ డాక్టర్ కె సేనం రాజ్ పేర్కొన్నారు. బిషప్ పదవి చేపట్టిన మూడు నెలల కాలంలోనే డోర్నకల్ అధ్యక్ష మండలాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఇప్పటికే అనేక దేవాలయాలకు, గురు నిలయాలకు, ఫౌండేషన్ స్టోన్స్ మరియు ప్రారంభోత్సవాలు, నిర్ధారణ కార్యక్రమాలను చేపడుతున్నారని పలువురు హర్ష వ్యక్తం చేస్తున్నారు. బిషప్ పదవి చేపట్టిన మొదటి అభిషేక కార్యక్రమంగా వారి చేతుల మీదుగా అభిషేకం తీసుకోవడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నారు. ఇప్పటికే అభిషేక కార్యక్రమానికి అంగురంగుల వైభవంగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

తెలంగాణకు పొంచి ఉన్న తాగునీటి ముప్పు..

శ్రీశైలం జలాశయంలో 829 అడుగులకు పడిపోయిన నీటి మట్టం

వరుసగా వాయిదా పడుతున్న కేఆర్ఎంబీ జీఆర్ఎంబీ సమావేశాలు

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మధ్య తేలని తాగునీటి కేటాయింపులు

సకాలంలో నిర్ణయాలు తీసుకోకుంటే వేసవిలో తీవ్ర తాగునీటి ఎద్దడి

శ్రీశైలం: శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వలు ప్రమాదకర స్థాయికి పడిపోవడం, కృష్ణా–గోదావరి నదీ యాజమాన్య బోర్డుల (కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ) సమావేశాలు నిరంతరం వాయిదా పడుతుండడం నేపథ్యంలో.. తెలంగాణలో తాగునీటి సంక్షోభం పొంచి ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌తో నీటి పంపకాల సమస్యలు ఇంకా పరిష్కారం కాకపోవడంతో రానున్న వేసవిలో హైదరాబాద్‌తో పాటు దక్షిణ తెలంగాణ జిల్లాలకు నీటి ఇబ్బందులు తప్పవని భావిస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నీటిమట్టం 829.10 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, కనీస నీటిమట్టం (834 అడుగులు) కంటే దిగువకు పడిపోయింది. మొత్తం 215.80 టీఎంసీల సామర్థ్యానికి గాను కేవలం 48.57 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉన్నాయి. జూరాల, సుంకేసుల, హంద్రీ నదుల నుంచి ఇన్‌ఫ్లోలు పూర్తిగా నిలిచిపోయాయి. నవంబర్ మొదటి తొమ్మిది రోజుల్లోనే 3.03 టీఎంసీల మేర నిల్వలు తగ్గాయి. ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వార్షిక ప్రవాహాలు 218 టీఎంసీలకు మాత్రమే పరిమితమయ్యాయి. రానున్న రోజుల్లో ఆవిరి కావడం, వేసవి డిమాండ్ పెరగడం వల్ల రిజర్వాయర్‌పై ఒత్తిడి మరింత పెరిగే అవకాశం ఉంది. మరోవైపు, మే నెల నుంచి జరగాల్సిన 21వ కేఆర్ఎంబీ సర్వసభ్య సమావేశం వరుసగా వాయిదా పడుతూ వస్తోంది. చివరిసారిగా 2025 జనవరి 21న ఈ సమావేశం జరిగింది. అటు అజెండాపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో 18వ జీఆర్ఎంబీ సమావేశం కూడా నిలిచిపోయింది. దీంతో తాగునీటి కేటాయింపులపై కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతోంది. జనాభా ప్రాతిపదికన లేదా 50:50 నిష్పత్తిలో నీటి కేటాయింపులు చేయాలని తెలంగాణ కోరుతోంది. కల్వకుర్తి, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు 5 టీఎంసీలతో పాటు, జూలై వరకు హైదరాబాద్, నల్గొండ, ఖమ్మం అవసరాలకు మొత్తం 46 టీఎంసీల తాగునీటిని కేటాయించాలని తెలంగాణ పట్టుబడుతోంది.

సీఎం చెప్పింది నమ్మాలా...!

ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పింది నమ్మాలా

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

హైదరాబాద్ : హైదరాబాద్ లో నీటి సమస్య లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటున్నారు. ముఖ్యమంత్రి , మంత్రులు అబద్ధాలకు ఎగబడ్డారు. మంత్రులు అధికారులు అబద్ధాలు చెప్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆరోపించారు. సోమవారం నాడు అయన తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలం వస్తుందంటే కేసీఆర్ ముందే ఆలోచన చేశారు. హైదరాబాద్ లో నీటి సమస్య వస్తుందని కేటీఆర్ ముందే చెప్పారు. మేడిగడ్డకు వెళ్ళిన మా పై సీఎం పరుష పదజాలంతో మాట్లాడాడు. ముఖ్యమంత్రి స్థాయిలో అలా మాట్లాడడం మన దురదృష్టమని అన్నారు. హైదరాబాద్ లో 2 లక్షల 33 వేల ట్యాంకర్ల వరకు వచ్చింది. మార్చి నెలలో హైదరాబాద్ లో దారుణమైన పరిస్థితి ఉండబోతుంది. ఇప్పటికే సింగూరు, మంజీర పూర్తిగా ఎండిపోయాయి. కృష్ణా జలాలు మూడు విడతల్లో హైదరాబాద్ కు తాగు నీళ్లు. ఇప్పుడే ఇలాంటి పరిస్థితి ఉంటే.... రాబోయే రోజుల్లో కష్టం. నీటి కష్టాలు రాబోతున్నాయి జాగ్రత్తగా ఉండండని సీఎం అన్నాడు. నీటి కొరత లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటున్నారు. ప్రజలు సీఎం చెప్పింది నమ్మాలా...! ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పింది నమ్మాలా అని ప్రశ్నించారు. నవంబర్ నెలలోనే హైదరాబాద్ లో బోర్లు ఎండిపోయాయి. ఎల్ నినో వస్తుందని తెలిసిన రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. రేవంత్ రెడ్డి ఎంతసేపు కేసీఆర్ ను బిఆర్ఎస్ తిట్టడమే సరిపోతుంది. కూకట్ పల్లి నియోజకవర్గంలో నీటి వినియోగం పెరిగింది. మోసపూరిత మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టడం ఖాయం. తీవ్రమైన వాటర్ సమస్య ఉందని జలమండలి ముందు బిఆర్ఎస్ ధర్నా చేసింది.

సిర్పూర్ (టి) రేంజ్ మాకిడి సెక్షన్ పరిధిలోని చీలపల్లి అటవీ ప్రాంతంలో పులి దాడిలో

చీలపల్లి గ్రామానికి చెందిన పవర్ సచిన్, చాకటి పాలక్ రావు, దుబ్బగూడకు చెందిన చౌదరి నానాజీల ఆవు దూడలు మృతి

అటవీ సమీపంలో వ్యవసాయం చేసే వారు అప్రమత్తంగా ఉండాలి, గ్రామస్తులు అడవి ప్రాంతంలో వెళ్ళవద్దు సూచనలు:

పెద్దపులి దాడిలు మృతి చెందిన పశువులకు నష్ట పరిహారం అందజేస్తాం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్:



నవంబర్16,సిర్పూర్-టి నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) ఫారెస్ట్ రేంజ్ మాకిడి సెక్షన్ పరిధిలోని చీలపల్లి అటవీ ప్రాంతంలో మేతకు వెళ్ళిన పశువుల మందపై పులి దాడి చేయగా, చీలపల్లి గ్రామానికి చెందిన పవార్ సచిన్, చాకటి పాలక్ రావు అదే విధంగా సిర్పూర్ హాబిటేషన్ లోని దుబ్బగూడకు చెందిన చౌదరి నానాజీ ల యొక్క ఆవు దూడలు అక్కడికక్కడే మృతి చెందినట్లు, ఎఫ్ ఆర్ఓ శ్రీనివాస్ తెలిపారు. గ్రామస్థులు అటవీ ప్రాంతంలోకి వెళ్ళ వద్దని, అటవీ సమీపంలో వ్యవసాయం చేసేవారు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పెద్దపులి అడవి జంతువుల దాడిలో పశువులు మృతి చెందినట్లయితే, అటవీ శాఖ తరపున నష్టపరిహారం అందజేస్తామని, వన్యప్రాణులకు హాని తలపెట్టవద్దని ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ తెలిపారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలి

తెలంగాణ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల జేఏసీ

హైదరాబాద్ : సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల జేఏసీ డిమాండ్ చేసింది. 2004 నోటిఫికేషన్ ద్వారా నియామకమైన ఉద్యోగులందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఓపీఎస్ అమలు చేయాలని విజ్ఞప్తి చేసింది. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరింది,

సోమవారం నాడు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలపై జేఏసీ అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఐకాసా ఛైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రకటించిన రెండు డీఏలతో పాటు మిగిలిన డీఏలు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసారు. పీఆర్సీ కమిటీ నివేదిక తెప్పించుకుని వెంటనే పీఆర్సీ అమలు చేయాలని విజ్ఞప్తి చేసారు. ఉద్యోగుల